# శుభోదయం

ప్రతీ అక్షరం..ప్రజా సమరం......!


WWW.SUBHODAYAMDAILY.COM

ఆంధ్ర ప్రదేశ్ | సంపుటి : 2 | సంచిక : 202 | ఎడిటర్ : వి. శ్రీనివాసరావు | పేజీలు :8 | మంగళవారం 14 అక్టోబర్ 2025





## రెండో జాబితా విడుదల చేసిన పీకే..

- ఆ విషయంలో వీడని సస్పెన్స్..!
- ఆర్జేడీ నేత తేజస్వి యాదవ్‌పై బరిలో దిగనున్న రాఘోపూర్ నుంచి పోటీ చేస్తానని గతంలో పీకే ప్రకటించారు
- అయితే ఇప్పటికే తన పార్టీ అభ్యర్థులతో రెండు జాబితాలు ప్రకటించిన ఆయన..
- రాఘోపూర్ స్థానాన్ని మాత్రం ఇంకా ఏ జాబితాలో పెట్టలేదు.



## రాజకీయ అంశాలకు కోర్టులను వేదిక చేసుకోవద్దు

- రాహుల్ 'ఓటు చోరీ' వ్యాఖ్యలపై పిల్.. తోసిపుచ్చిన సుప్రీం
- ప్రత్యామ్నాయ మార్గాలు వెతుక్కోవాలని తేల్చి చెప్పింది



## ప్రపంచానికి మరింత మంది ట్రంప్‌లు కావాలి

- ఇజ్రాయెల్ కనేసేట్ స్టాండింగ్ ఓవేషన్
- వచ్చే ఏడాది ఆయన పేరును నోబెల్ శాంతి బహుమతికి ప్రతిపాదిస్తా
- బందీల విడుదలకు కృషి చేసిన ట్రంప్‌ను యూదు ప్రజలు వేల సంవత్సరాల పాటు గుర్తుంచుకుంటారు
- శాంతి స్థాపన కోసం ఆయన చేస్తున్నంతగా ఎవరూ చేయడం లేదు.

## రాజధాని అభివృద్ధికి
# ముందడుగు

- రాజధాని ఎడారి అన్నారు.. వేశ్యల రాజధాని అన్నారు..
- రైతులు రెట్టింపు ఫలాలు అనుభవించేలా చేస్తాం
- రాజధాని ఏర్పాటుకు దారి చూపింది అమరావతి రైతులే
- రైతుల సమస్య పరిష్కారానికి ముగ్గురితో కమిటీ
- సీఆర్డీఏ భవనాన్ని అట్టహాసంగా ప్రారంభించిన సీఎం చంద్రబాబు



అమరావతి

మొన్నటి వరకు అధికారంలో ఉన్న నాయకులు అమరావతి రాజధాని ఎడారి అన్నారు.. వేశ్యల రాజధాని అన్నారు.. అపహాస్యం చేశారు. భూములు ఇచ్చిన రైతులు రెట్టింపు ఫలాలు అనుభవించేలా చేస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. జీ౦7 విధానంలో నిర్మించిన సీఆర్డీఏ భవనాన్ని సోమవారం సీఎం చంద్రబాబు రాజధానికి భూములు ఇచ్చిన రైతులతో కలిసి ప్రారంభించారు. సీఆర్డీయే, ఏడీసీఎల్‌తో పాటు మున్సిపల్ శాఖకు సంబంధించిన అన్ని విభాగాలు ఒకే చోట నుంచి కార్యకలాపాలు నిర్వహించేలా ప్రభుత్వం భవన నిర్మాణాలు చేపట్టింది. ఈ కార్యాలయంలో ప్రారంభం అనంతరం రైతులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ముఖ్యమంత్రి మాట్లాడుతూ..”రాష్ట్ర విభజన తర్వాత రాజధాని లేకుండా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఏర్పడింది. రాజధాని ఎక్కడ - మిగతా3లో



## నమ్మించి మోసం చేశారు

- నకిలీ మద్యం కేసు.. సంచలన విషయాలు బయటపెట్టిన జనార్దన్‌రావు
- వైకాపా పాలనలో జోగి రమేశ్ ఆధ్వర్యంలోనే నకిలీ మద్యం తయారీ
- “ఏప్రిల్‌లో జోగి రమేశ్ ఫోన్ చేసి నకిలీ మద్యం తయారు చేయాలన్నారు.
- కూటమి ప్రభుత్వానికి చెడ్డపేరు తెచ్చేందుకు సహకరించాలని కోరారు.
- నకిలీ మద్యం తయారీకి సంబంధం లేదు
- రమేశ్‌తో చిన్నప్పటి నుంచి నాకు పరిచయం ఉంది

## పోలీసుల్లో క్రీడా స్ఫూర్తిని
# నింపేందుకే పోటీలు

### హోం మంత్రి అనిత, డీజీపీ హరీష్ కుమార్ గుప్తా

అమరావతి



అఖిల భారత పోలీస్ పవర్ లిఫ్టింగ్ క్లస్టర్ పోటీలను రాష్ట్ర హోంమంత్రి వంగలపూడి అనిత, డీజీపీ హరీష్ కుమార్ గుప్తా సోమవారం ఏపీఎస్పీ 6వ బెటాలియన్ లో ప్రారంభించారు. ఈ సందర్భంగా హోంమంత్రి అనిత మాట్లాడుతూ.. ఐదు రోజుల పాటు రెండు ప్రాంతాల్లో ఈ పోటీలు నిర్వహిస్తామన్నారు. పోలీసుల క్రీడా స్ఫూర్తిని నింపేందుకు గత ఏడాది ఈ పోటీలు ప్రారంభించామని చెప్పారు. ప్రత్యేక రాష్ట్రం ఏర్పాటు అయిన తర్వాత మొదటి సారిగా పోటీలు జరగటం శుభ పరిణామమన్నారు. పవర్ లిఫ్టింగ్‌తో పాటు, యోగా పోటీలను నిర్వహించటం చాలా సంతోషంగా ఉందని తెలిపారు. యోగాలో రాష్ట్రం గిన్నిస్ బుక్ సాధించిన సంగతి తెలిసిందే అని అన్నారు. రాజధానిలో స్పోర్ట్స్ సిటీ ఏర్పాటు చేస్తామని వెల్లడించారు. క్రీడలకు కూటమి ప్రభుత్వం పాధాన్యత ఇస్తుందన్నారు. అన్ని రాష్ట్రాల నుంచి 1011 మంది క్రీడాకారులు పోటీల్లో పాల్గొననున్నారని మంత్రి అనిత పేర్కొన్నారు.



## 'సూపర్ జీఎస్టీ'
# ఈవెంట్‌కు ఆహ్వానం

- ప్రధాని మోదీతో భేటీపై సీఎం చంద్రబాబు ట్వీట్
- ఢిల్లీలో ప్రధాని మోదీతో సీఎం చంద్రబాబు నాయుడు సమావేశం
- కర్నూలు, విశాఖపట్నంలో జరిగే కార్యక్రమాలకు రావాలని విజ్ఞప్తి
- నవంబర్‌లో విశాఖలో జరగనున్న సీఐఐ భాగస్వామ్య సదస్సు
- 25 ఏళ్ల ప్రజాసేవ పూర్తిచేసుకున్న ప్రధానికి ప్రత్యేక అభినందనలు
- ప్రజలకు మేలు చేసే జీఎస్టీ సంస్కరణలను ప్రశంసించిన సీఎం

ఢిల్లీ

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు సోమవారం నాడు ఢిల్లీలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో జరగనున్న రెండు కీలక కార్యక్రమాలకు ముఖ్య అతిథిగా హాజరు కావాలని ఆయన ప్రధానిని స్వయంగా ఆహ్వానించారు. ఈ భేటీ అనంతరం, తన పర్యటన వివరాలను చంద్రబాబు ట్వీట్ చేసి వెల్లడించారు. నవంబర్ 14, 15 తేదీలలో విశాఖపట్నంలో జరగనున్న ప్రతిష్ఠాత్మక సీఐఐ భాగస్వామ్య సదస్సు-2025కు అధ్యక్షత వహించాలని ప్రధాని మోదీని కోరినట్లు చంద్రబాబు తెలిపారు. దీంతో పాటు, త్వరలోనే కర్నూలులో 'సూపర్ జీఎస్టీ - సూపర్ సేవింగ్స్' పేరుతో నిర్వహించనున్న కార్యక్రమానికి కూడా రావాలని ఆహ్వానించినట్లు పేర్కొన్నారు. ప్రజలకు ప్రయోజనం చేకూర్చేలా తీసుకొచ్చిన నూతన తరం జీఎస్టీ సంస్కరణలకు ప్రజల నుంచి వస్తున్న స్పందనను వేడుకగా జరిపేందుకే ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన వివరించారు. అంతకుముందు, ప్రభుత్వ అధినేతగా 25 సంవత్సరాల ప్రజాసేవను పూర్తి చేసుకున్న అరుదైన మైలురాయిని చేరుకున్నందుకు ప్రధాని మోదీకి ఆంధ్రప్రదేశ్ ప్రజల తరఫున చంద్రబాబు అభినందనలు తెలిపారు.

## 'నేను తిరుమలకు వస్తా.
# చంద్రబాబు కూడా రావాలి

- అక్కడ నేను తప్పు చేశానని నువ్వు చెబితే నేను ఏ శిక్షకైనా సిద్ధమే.
- నా భార్య,పిల్లలతో తిరుమలకు వస్తా. చంద్రబాబు కూడా కుటుంబంతో తిరుమలకు రావాలి.
- కస్టడీలో ఉన్న జనార్థన్‌రావుతో తన పేరును చెప్పిస్తారా?
- తప్పులను కప్పి పుచ్చుకునేందుకు చంద్రబాబు డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నారు
- 'జనార్థన్ పిల్లల్ని వేధించి నాపై తప్పుడు కేసులు పెట్టించారు
- ప్రభుత్వాన్ని నిలదీస్తే తప్పుడు కేసుల్లో ఇరికించారు
- లైడిటెక్టర్ పరీక్షలకు నేను రెడీ..

విజయవాడ: టీడీపీ నేతల చుట్టూ తిరుగుతున్న నకిలీ మద్యం కేసులో తన పేరును ఆ కేసులో నిందితుడితో చెప్పించడంపై వైఎస్సార్‌సీపీ నేత, మాజీ మంత్రి జోగి రమేష్ మండిపడ్డారు. కస్టడీలో ఉన్న జనార్థన్‌రావుతో తన పేరును చెప్పిస్తారా? అంటూ ప్రశ్నించారు. తప్పులను కప్పి పుచ్చుకునేందుకు చంద్రబాబు డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నారని ధ్వజమెత్తారు. ఈరోజు(సోమవారం, అక్టోబర్ 13వ తేదీ) విజయవాడ నుంచి ప్రెస్‌మీట్‌లో మాట్లాడిన - మిగతా3లో





## భూటాన్ వల్లే బెంగాల్‌లో వరదలు.. పరిహారం చెల్లించాలి

- “భూటాన్ నుంచి ముంచుకొచ్చిన నదీ జలాల కారణంగానే మాకు నష్టం జరిగింది
- రాష్ట్ర ప్రభుత్వమే అన్ని సహాయక, పునరావాస చర్యలు చేపడుతోంది
- ముఖ్యమంత్రి మమతా బెనర్జీ

## మద్రాస్ హైకోర్టుకు మందలింపు..

- కరూర్ కేసు సీబీఐకి అప్పగింత
- న్యాయసమ్మతమైన, పక్షపాతరహిత విచారణ అనేది పౌరుల హక్కు
- మద్రాస్ హైకోర్టు ఇచ్చిన ఆదేశాలను దేశ సర్వోన్నత న్యాయస్థానం



## భూటాన్ వల్లే బెంగాల్‌లో వరదలు..

# పరిహారం చెల్లించాలి

ఇటీవల పశ్చిమ బెంగాల్‌లో భారీ వరదలు బీభత్సం సృష్టించిన విషయం తెలిసిందే. ఈ క్రమంలోనే జల్‌పాయిగుడీ జిల్లాలోని వరద ప్రభావిత ప్రాంతాల్లో చేపడుతున్న సహాయక, పునరావాస చర్యలను ముఖ్యమంత్రి మమతా బెనర్జీ సోమవారం పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. భూటాన్ నుంచి వెల్లువెత్తిన జలప్రవాహం కారణంగానే వరదలు సంభవించాయని ఆరోపించారు. జరిగిన నష్టానికి పరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. “భూటాన్ నుంచి ముంచుకొచ్చిన నదీ జలాల కారణంగానే మాకు నష్టం జరిగింది. ఆ దేశం పరిహారం చెల్లించాలి” అని సీఎం మమతా బెనర్జీ డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వమే అన్ని సహాయక, పునరావాస చర్యలు చేపడుతోందన్నారు. కేంద్రం తరపున ఎటువంటి ఆర్థిక సాయం లేదని ఆరోపించారు. భారత్–భూటాన్ ఉమ్మడి నదీ కమిషన్‌ను ఏర్పాటు చేయాలని, అందులో పశ్చిమ బెంగాల్ (%ఔవర్ దీవఅస్త్రుశ్రీ చీవఒం%)ను భాగం చేయాలని తమ ప్రభుత్వం చాలా కాలంగా డిమాండ్ చేస్తోందన్నారు. తమ ఒత్తిడితో ఈ నెల 16న కేంద్రం ఓ సమావేశాన్ని ఏర్పాటు చేసిందని, దీనికి రాష్ట్ర అధికారులు హాజరవుతారని వెల్లడించారు. ఇటీవల పశ్చిమ బెంగాల్‌లోని డార్జిలింగ్, జల్‌పాయిగుడీ తదితర ప్రాంతాల్లో వర్షాలు బీభత్సం సృష్టించాయి. భారీ స్థాయిలో కొండచరియలు విరిగిపడ్డాయి. ఈ ఘటనల్లో దాదాపు 32 మంది మృతి చెందారు. వేలాది మంది నిరాశ్రయులయ్యారు. నేపాల్, భూటాన్‌లోనూ ఎడతెరిపిలేని వర్షాలతో నష్టం వాటిల్లింది. ఈ వరదలు, వాటి వల్ల జరిగిన విధ్వంసానికి మానవ తప్పిదమే కారణమని దీదీ ఇటీవల ఆరోపించారు. వరద ప్రభావిత ప్రాంతాలను ఆమె సందర్శించడం ఇది రెండోసారి.



## యోగి ఆదిత్యనాథ్ చొరబాటుదారుడు..

# ఆయనను ఉత్తరాఖండ్‌కు పంపండి

**లక్నో:** సమాజ్‌వాదీ పార్టీ (ఎస్పీ) చీఫ్ అఖిలేష్ యాదవ్ సంచలన వ్యాఖ్యలు చేశారు. ఉత్తరప్రదేశ్ సీఎం యోగి ఆదిత్యనాథ్‌ను చొరబాటుదారుడని ఆరోపించారు. ఉత్తరాఖండ్ నుంచి వచ్చిన ఆయనను అక్కడకు పంపాలని అన్నారు. ఆదివారం రామ్ మనోహర్ లోహియా వర్ధంతి సందర్భంగా లక్నోలోని లోహియా పార్క్‌ను అఖిలేష్ యాదవ్ సందర్శించి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా మీడియాతో ఆయన మాట్లాడారు. కొన్ని రాజకీయ పార్టీలు చొరబాటుదారులను ఓటు బ్యాంకుగా పరిగణిస్తున్నాయన్న కేంద్ర హోంమంత్రి అమిత్ షా వ్యాఖ్యలకు ఆయన కౌంటర్ ఇచ్చారు. కాగా, వలసదారులకు సంబంధించి బీజేపీ వద్ద నకిలీ గణాంకాలున్నాయని అఖిలేష్ యాదవ్ విమర్శించారు.



‘కొందరు వ్యక్తులు వలసల గణాంకాలు ఇస్తున్నారు. మనకు కూడా యూపీలో చొరబాటుదారులు ఉన్నారు. ముఖ్యమంత్రి (ఆదిత్యనాథ్) ఉత్తరాఖండ్‌కు చెందినవారు. మేం ఆయనను ఉత్తరాఖండ్‌కు పంపాలనుకుంటున్నాం. బీజేపీలో చొరబాటుదారులు ఉన్నారా లేదా చెప్పండి మరి?’ అని అన్నారు. మరోవైపు సీఎం యోగి ఆదిత్యనాథ్ బీజేపీ సభ్యుడు కాదని అఖిలేష్ యాదవ్ ఆరోపించారు. ‘ఆయన (ఆదిత్యనాథ్) చొరబాటుదారుడే కాదు. సైద్ధాంతిక కోణంలో కూడా చొరబాటుదారుడు. ఆయన బీజేపీ సభ్యుడు కాదు. మరొక (పార్టీ) సభ్యుడు. కాబట్టి, ఈ చొరబాటుదారులను ఎప్పుడు తొలగిస్తారు?’ అని ప్రశ్నించారు. ఈ వీడియో క్లిప్ సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది.

# ప్రపంచానికి మరింత మంది ట్రంప్‌లు కావాలి

ఇజ్రాయెల్ హమాస్ మధ్య కాల్పుల విరమణ ఒప్పందం కుదర్చడంలో కీలక పాత్ర పోషించిన అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌నకు బెంజమిన్ నెతన్యాహు సర్కారు ఘనంగా కృతజ్ఞతలు తెలిపింది. ఇజ్రాయెల్ చట్టసభ కనేసేట్ ఆయనకు స్టాండింగ్ ఓవేషన్ ఇచ్చింది. ప్రపంచానికి ట్రంప్ లాంటి వారు మరింత మంది కావాలని ఆకాంక్షించింది. వచ్చే ఏడాది ఆయన పేరును నోబెల్ శాంతి బహుమతికి ప్రతిపాదిస్తామని తెలిపింది. ట్రంప్ సోమవారం ఇజ్రాయెల్‌లో పర్యటిస్తోన్న సంగతి తెలిసిందే. ఆ దేశ ప్రధాని నెతన్యాహుతో కలిసి జెరూసలెంలోని చట్టసభకు వెళ్లారు. అక్కడ ఇజ్రాయెల్ చట్టసభ్యులు అగ్రరాజ్య అధ్యక్షుడికి ఘన స్వాగతం పలికారు. కాల్పులు ఒప్పందం చేసినందుకు గానూ.. రెండున్నర నిమిషాలు పాటు లేచి నిలబడి చప్పట్లతో కృతజ్ఞతలు తెలియజేశారు.



**శాంతి బహుమతికి ట్రంప్ పేరు..**

అనంతరం స్పీకర్ అమిర్ ఒహనా మాట్లాడుతూ.. బందీల విడుదలకు కృషి చేసిన ట్రంప్‌ను యూదు ప్రజలు వేల సంవత్సరాల పాటు గుర్తుంచుకుంటారని కొనియాడారు. శాంతి స్థాపన కోసం ఆయన చేస్తున్నంతగా ఎవరూ చేయడం లేదని అన్నారు. దృఢ సంకల్పం, ధైర్యం ఉన్న ట్రంప్ లాంటి నేతలు ప్రపంచానికి మరింతమంది కావాలని అభిప్రాయపడ్డారు. నోబెల్ శాంతి బహుమతికి ట్రంప్ కంటే అర్హులు ఇంకెవరూ లేరని తెలిపారు. వచ్చే ఏడాది నోబెల్ పురస్కారం కోసం అన్ని దేశాలు ట్రంప్ పేరు ప్రతిపాదించేలా తాము కృషి చేస్తామన్నారు.

**ప్రపంచాన్ని కదిలించిన వ్యక్తి ట్రంప్**

అనంతరం నెతన్యాహు ప్రసంగిస్తూ ట్రంప్‌పై ప్రశంసలు కురిపించారు. ప్రపంచాన్ని ఇంత వేగంగా, దృఢనిశ్చయంతో కదిలించిన ట్రంప్ లాంటి వ్యక్తిని ఇంతవరకూ చూడలేదన్నారు. యుద్ధం ముగిసేలా గాజా ఒప్పందం చేసిన ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు. శాంతి స్థాపన కోసం తామూ కృతనిశ్చయంతో ఉన్నట్లు తెలిపారు. ట్రంప్ తప్పకుండా నోబెల్ శాంతి బహుమతి సాధిస్తారని విశ్వాసం వ్యక్తం చేశారు.

**బహుమతిగా బంగారు పావురం**

అంతకుముందు ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహుతో ట్రంప్ కొంతసేపు భేటీ అయ్యారు. ఈ సందర్భంగా అమెరికా అధ్యక్షుడికి నెతన్యాహు అపురూప కానుక ఇచ్చారు. ప్రపంచవ్యాప్తంగా శాంతి స్థాపన కోసం పాటుపడుతున్న ట్రంప్‌నకు బంగారు పావురాన్ని బహుమతిగా అందజేశారు. కాల్పుల విరమణ ఒప్పందంలో భాగంగా హమాస్ తమ చెరలో ఉన్న బందీలను సోమవారం విడిచిపెట్టింది. ఇందుకు ప్రతిగా పాలస్తీనా ఖైదీలను ఇజ్రాయెల్ విడుదల చేసింది. ఇక, రెండో దశ కాల్పుల విరమణ చర్చల కోసం ఈజిప్టులో చర్చలు జరగనున్నాయి. ఇందుకు నెతన్యాహుకు ఆహ్వానం లభించగా.. ముందస్తు కార్యక్రమాల దృష్ట్యా ఆయన హాజరుకావట్లేదు. ఈ చర్చల్లో ట్రంప్ పాల్గొననున్నారు.

## బీహార్ ఎన్నికల వేళ సంచలనం..

## లాలూ, తేజస్వీకి బిగ్ షాక్

**ఢిల్లీ:** బీహార్‌లో అసెంబ్లీ ఎన్నికల వేళ ఆర్జేడీ అధినేత లాలూ ప్రసాద్ యాదవ్‌కు ఊహించని ఎదురుదెబ్బ తగిలింది. ఐఆర్‌సీటీసీ కుంభకోణం కేసుకు సంబంధించి బీహార్ మాజీ ముఖ్యమంత్రి, ఆయన సతీమణీ రబ్రీ దేవి, తేజస్వీ యా దవ్‌లపై అభియోగాలు మోపాలని ఢిల్లీ కోర్టు సోమవారం ఆదేశించింది. అభియోగాలను నమోదు చేసింది. దీంతో కేసు విచారణ దశకు చేరుకుంది. ఈ స్కామ్‌లో లాలూ.. కుట్రకు పాల్పడ్డారని, తన పదవిని దుర్వినియోగం చేశారని కోర్టు సంచలన వ్యాఖ్యలు చేసింది. ప్రత్యేక న్యాయమూర్తి విశాల్ గోగ్నే ఈ కేసులో నిందితులపై అవినీతి, క్రిమినల్ కుట్ర, మోసం వంటి పలు అభియోగాలను ఖరారు చేశారు. కాగా, ఐఆర్‌సీటీసీ కేసులో లాలూ కుటుంబంపై సీబీఐ ఛార్జిషీట్ దాఖలు చేసింది. పూరి, రాంచీ హోటల్స్ కాంట్రాక్టుల్లో అక్రమాలకు పాల్పడినట్లు ఆరోపించింది. ఇదంతా లాలూ ప్రసాద్ యాదవ్ కేంద్రమంత్రిగా ఉన్న సమయంలో జరిగిందని పేర్కొంది. 2017లో లాలూ కుటుంబ సభ్యులపై కేసు నమోదు చేసిన సీబీఐ, తాజాగా ఛార్జిషీట్ దాఖలు చేసింది. సీబీఐ ఆరోపణలతో ఢిల్లీలోని రౌస్ అవెన్యూ కోర్టు ఏకీభవించింది. అనంతరం, ఐఆర్‌సీటీసీ కేసులో అభియోగాలు నమోదు చేయాలని ఆదేశించింది. ఈ నేపథ్యంలో లాలూ స్పందిస్తూ.. అభియోగాలు మోపినంత మాత్రాన దోషులం కాదు. విచారణను ఎదుర్కొంటామని వెల్లడించారు. కాగా, ఈ కేసు 2004 నుంచి 2009 వరకు లాలూ ప్రసాద్ యాదవ్ కేంద్ర రైల్వే మంత్రిగా ఉన్న కాలం నాటిది. రెండు ఐఆర్‌సీటీసీ హోటళ్ల నిర్వహణ కాంట్రాక్టులను సుజాత హోటల్స్ అనే ప్రైవేట్ కంపెనీకి ఇవ్వడంలో అక్రమాలు జరిగాయని దర్యాప్తు సంస్థ ఆరోపించింది. సీబీఐ చార్జిషీట్ ప్రకారం.. 2004–2014 మధ్య పూరి, రాంచీలోని బీఎన్ఆర్ హోటల్స్‌ను భారతీయ రైల్వేల నుంచి ఐఆర్‌సీటీసీకి బదిలీ చేయడంలో కుట్ర జరిగిందని, ప్రైవేట్ సంస్థలకు అనుకూలంగా నిబంధనలు మార్చినట్లు ఆరోపణలున్నాయి. ఈ హోటల్స్‌ను నిర్వహణ కోసం పాట్నాలో ఉన్న సుజాత హోటల్స్ ప్రైవేట్ లిమిటెడ్‌కు లీజుకు ఇచ్చారు. నిబంధనలు మార్చడం ద్వారా సుజాత హోటల్స్‌కు అనుకూలంగా టెండర్ ప్రక్రియను తారుమారు చేశారని సీబీఐ ఆరోపించింది. చార్జిషీట్‌లో ఐఆర్‌సీటీసీ గ్రూప్ మాజీ జనరల్ మేనేజర్లు వీకే అస్తానా, ఆర్‌కే గోయల్‌తో పాటు, సుజాత హోటల్స్ డైరెక్టర్లు, చాణక్య హోటల్ యజమానులు విజయ్ కొచ్చర్, వినయ్ కొచ్చర్‌ల పేర్లు కూడా ఉన్నాయి.

## స్మార్ట్ రేషన్ కార్డు పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న కనిగిరి వ్యవసాయ మార్కెట్ చైర్మన్ యారవ రమా శ్రీనివాసులు.

పామూరు మండల, రిపోర్టర్ బండి రమేష్(శుభోదయం న్యూస్):



కనిగిరి శాసనసభ్యులు డా.ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి ఆదేశాల మేరకు పామూరు మండలంలోని పడమర కట్టకిందపల్లి గ్రామంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం రేషన్ సరఫరాలో అక్రమాలను అరికట్టేందుకు ఏర్పాటుచేసిన స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ చేస్తున్న కనిగిరి లిఏఎంసీ చైర్మన్ యారవ రమా శ్రీనివాసులు ఈ కార్యక్రమంలో పలువురు గ్రామ టిడిపి నాయకులు,రేషన్ లబ్ధిదారులు పాల్గొన్నారు.

## బ్రహ్మంగారిమఠం నూతన ఎంపీడీవో ను కలిసిన టిడిపి సీనియర్ నాయకులు ఎస్ఆర్ శ్రీనివాస్ రెడ్డి

బ్రహ్మంగారిమఠం, రిపోర్టర్ శివారెడ్డి(శుభోదయం న్యూస్):



ఈరోజు నూతన ఎంపీడీవో వై. రామచంద్రారెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి శాలువా పూలమాలతో ఘనంగా సన్మానించిన మండల తెదేపా నాయకుడు ఎస్ఆర్ శ్రీనివాసులరెడ్డి.

## స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ చేసిన బైరెడ్డి

పామూరు మండల, రిపోర్టర్ బండి రమేష్(శుభోదయం న్యూస్):



కనిగిరి నియోజకవర్గం పామూరు మండలంలోని వగ్గంపల్లి గ్రామంలో కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి ఆదేశాలతో సోమవారం పామూరు మండల మాజీ సింగల్ విండో అధ్యక్షులు బైరెడ్డి జయరామిరెడ్డి స్మార్ట్ రేషన్ కార్డులను విఆర్ఓ కుమార్ తో కలిసి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా బైరెడ్డి మాట్లాడుతూ గ్రామంలో ప్రతి రేషన్ కార్డుదారుని కి స్మార్ట్ రేషన్ కార్డులు రాష్ట్ర ప్రభుత్వం పంపిణీ చేయడం జరుగుతుందని రాష్ట్ర చరిత్రలోనే ఇది ప్రప్రధమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వగ్గంపల్లి సర్పంచ్ దేవన బోయిన సుబ్బయ్య, పంచాయతీ సెక్రటరీ హరి నారాయణ, టిడిపి గ్రామ పార్టీ అధ్యక్షులు బైరెడ్డి వెంకటేశ్వర రెడ్డి, మండల మాజీ తెలుగు రైతు అధ్యక్షులు రెక్కల రమణారెడ్డి, ముక్కు తిరుపతయ్య, పాలేటి దానం గ్రామస్తులు పాల్గొన్నారు.

## ప్రజల ప్రాణాలు తీస్తున్న కల్తీ మద్యాన్ని అరికట్టాలి

**మాజీ ఎమ్మెల్యే కదిరి బాబురావు**

పామూరు మండల, రిపోర్టర్ బండి రమేష్(శుభోదయం న్యూస్):




నకిలీ మద్యం తయారీని ఒక కుటీర పరిశ్రమలా మార్చి, రాష్ట్రమంతా సరఫరా చేస్తూ, అధికార తెలుగుదేం పార్టీ నాయకులు కుటమిప్రభుత్వం ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతుందని మాజీ ఎమ్మెల్యే ,విశాఖపట్నం పార్లమెంట్ పరిశీలకులు కదిరి బాబురావు అన్నారు.సోమవారం మద్యం విధానాలకు వ్యతిరేకంగా విశాఖపట్నం జిల్లాలోని గాజువాక, విశాఖ వెస్ట్ నియోజకవర్గాలలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పోరు బాట కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమం గాజువాక విశాఖ వెస్ట్ సమన్వయకర్తలు దేవన్ రెడ్డి, మల్లా విజయ్ ప్రసాద్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ముఖ్యఅతిగా మాజీ ఎమ్మెల్యే విశాఖపట్నం పార్లమెంట్ పరిశీలకులు కదిరి బాబురావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కదిరి మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి, పార్టీ అధ్యక్షుడు శ్రీ వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు వైయస్సార్‌సీపీ నకిలీ మద్యం పై రాష్ట్ర వ్యాప్తంగా పోరుబాట కార్యక్రమం చేపట్టడం జరిగిందన్నారు. కల్తీ మద్యం వల్ల రాష్ట్రంలో 421 మంది చనిపోయారని తెలిపారు.వెంటనే రాష్ట్ర వ్యాప్తంగా వైన్‌షాప్‌లు, పర్మిట్‌రూమ్‌లు, బార్లు, బెల్టుషాప్‌ల్లో ఎక్సైజ్ శాఖ విస్తృతంగా తనిఖీలు చేసి, దీని వెనక ఎంత పెద్ద వారున్నా అరెస్టు చేయాలని నకిలీ మద్యంపై తక్షణమే సీబీఐ దర్యాప్తు జరిగేలా చూడాలని నకిలీ కల్తీ మద్యం వల్ల చనిపోయిన వారిని గుర్తించి వారి కుటుంబాలను ఆదుకునేలా ప్రభుత్వం చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. వైన్‌షాప్‌ల కేటాయింపులో జరిగిన అక్రమాలు గుర్తించి, అనర్హులను తొలగించాలని మద్యం షాప్‌లను మళ్లీ ప్రభుత్వమే నిర్వహించేలా చొరవ చూపాలని, మద్యం విక్రయ వేళలు కూడా తగ్గించాలని బడులు, గుడులు, పబ్లిక్ ప్లేస్‌ల్లో ఏర్పాటు చేసిన వైన్‌షాప్‌లు, బార్ల లైసెన్సులు రద్దు చేయాలని కదిరి బాబురావు డిమాండ్ చేశారు,జగన్మోహన్ రెడ్డి హయంలో కల్తీ మద్యం అనేది లేకుండా స్వచ్ఛమైన మద్యం ప్రభుత్వమే సరఫరా చేసి బెల్టు షాపులు లేకుండా చేశారని అన్నారు.అనంతరం స్థానిక ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ అధికారులకు స్థానిక నాయకులతో కలిసి కదిరి బాబురావు వినతిపత్రం అందజేశారు.ఈ కార్యక్రమంలో విశాఖపట్నం పార్లమెంట్ సెక్రటరీ మాజీ ఎమ్మెల్యే తైనాల విజయ్ కుమార్ కార్పొరేటర్లు, కౌన్సిలర్లు, వార్డు మెంబర్లు, ఇన్చార్జిలు నాయకులు కార్యకర్తలు,ప్రజలు,తదితరులు పాల్గొన్నారు.

# లబ్ధిదారులకు సీఎం సహాయనిధి చెక్కులను పంపిణీ చేసిన చిర్రి





**పోలవరం, ప్రతినిధి(శుభోదయం న్యూస్):**

పోలవరం నియోజకవర్గంలో పలు గ్రామాల లబ్ధిదారులకు సోమవారం బర్రింకలపాడు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సీఎం సహాయనిధి కింద లబ్ది దారులకు ?16,10,000 రూపాయల చెక్కులను పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు స్వయంగా అందజేశారు. పేద, మధ్యతరగతి కుటుంబాల వైద్య ఖర్చులకు ఆర్థికంగా అండగా నిలుస్తున్న ముఖ్యమంత్రి సహాయనిధి పథకం ద్వారా ఇప్పటికే వందలాది కుటుంబాలు లబ్ధి పొందినట్లు ఎమ్మెల్యే తెలిపారు. “కూటమి ప్రభుత్వం పేదల ఆరోగ్యంపై పూర్తి భరోసా కల్పిస్తూ ముందుకు సాగుతోందని, సామాన్య ప్రజలకు నాణ్యమైన వైద్యం అందించడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని, ఎవ్వరూ ఆర్థిక ఇబ్బందులతో చికిత్స లేక ఇబ్బందులు పడకూడదనే సంకల్పంతో సీఎం సహాయనిధి పథకం అమలు అవుతోందన్నారు. ప్రతి లబ్ధిదారుడి ఆనందం మాకు ప్రేరణగా మారుతోందని,. ప్రతి పేద కుటుంబానికి ప్రభుత్వం అండగా నిలుస్తోందన్నారు. ఆరోగ్య సదుపాయాల అభివృద్ధి కోసం ప్రభుత్వం సమగ్ర ప్రణాళికలు రూపొందిస్తోంది. పోలవరం నియోజకవర్గంలో ఇప్పటికే పలు గ్రామాల్లో హెల్త్ సబ్ సెంటర్లు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు ఆధునిక పరికరాలతో అభివృద్ధి చేయబడుతున్నాయి,” అని వివరించారు. ఈ కార్యక్రమంలో పోలవరం మండల అధ్యక్షులు గుణపర్తి చిన్ని, బుట్టాయిగూడెం మండల అధ్యక్షులు మెట్ట బుచ్చిరాజు, కూటమి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కనిగిరిలో నకిలీ మద్యం నిరసన ర్యాలీలో వైఎస్సార్‌సీపీ నేత హుస్సేన్ రెడ్డి

**పామూరు మండల, రిపోర్టర్ బండి రమేష్ (శుభోదయం న్యూస్):**

పార్టీ అధ్యక్షులు వైయస్ జగన్ మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు తెలుగుదేశం ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా నకిలీ మద్యాన్ని ఒక కుటీర పరిశ్రమలాగా రాష్ట్రవ్యాప్తంగా అన్ని ప్రాంతాల్లో కూడా తయారుచేసి ప్రజల ప్రాణాలని హరిస్తున్నటువంటి పరిస్థితుల్లో ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా నియోజకవర్గం వైఎస్సార్‌సీపీ ఇంచార్జి దద్దాల నారాయణ యాదవ్ పిలుపుతో పామూరు మండలం వైఎస్ఆర్సిపి పార్టీ అధ్యక్షుడు గంగసాని హుస్సేన్ రెడ్డి ఆధ్వర్యంలో ఈరోజు సోమవారం ఉదయం 10.00 గంటలకు కనిగిరి మున్సిపల్ చైర్మన్ షేక్ అబ్దుల్ గఫార్ ఇంటి వద్ద నుండి ఒంగోలు బస్టాండు వద్ద ఉన్న ప్రొబిషన్ ఎక్సైజ్ కార్యాలయం వరకు నిరసన ర్యాలీగా వెళ్లి ఎక్సైజ్ అధికారులకు రిప్రజెంటేషన్ సమర్పించుటకు పామూరు మండలం వైఎస్ఆర్సిపి పార్టీ నాయకులు కార్యకర్తలు కనిగిరి బయలుదేరటం జరగింది ఈ నిరసన ర్యాలీ పాల్గొన్న శ్రీమతి గంగసాని లక్ష్మీ పామూరు మండలం బి రాష్ట్ర మహిళా విభాగం జోనల్ ప్రెసిడెంట్ జడ్పీటీసీ సభ్యులు చప్పిడి సుబ్బయ్య గారు,సీనియర్ నాయకులు గట్ల విజయ భాస్కర్




రెడ్డి గారు, షేక్ చంద్ బాషా (బుజ్జి భాయ్)జొన్నలగడ్డ గోవిందయ్య, షేక్ నాయబ్ రసూల్ ,శ్రీరామ్ శ్రీనివాసులు, ముడియాల అనంత రెడ్డి ,చింతంరెడ్డి బాలి రెడ్డి ,కోడూరి రామ సుబ్బా రెడ్డి, షేక్ రసూల్, తాతపూడి రాము, పోతుల రమేష్ ,గాజుల బాబు, షేక్ రసూల్ పోతుల రమేష్ గాజులపల్లి బాబు ,పాలకొండ హజరత్ రెడ్డి, షేక్ నాగూర్ బాషా, షేక్ బడే, యేలిక అచ్చయ్య, గంధం ఏలియేజర్, షేక్ కాలేషా, పాలేటి ప్రేమ్ కుమార్, యర్రబోయిన మాధవ రెడ్డి ,వేముల గురుస్వామి గార్లు వైఎస్ఆర్సిపి పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# కసాపురం శ్రీ నెట్టికంటి ఆంజనేయస్వామి దేవాలయ అభివృద్ధికి అందరూ సహకరించాలి





**ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం**

**గుంతకల్లు, ప్రతినిధి పల్లె రామాంజనేయులు (శుభోదయం న్యూస్):**

కసాపురం శ్రీ నెట్టికంటి ఆంజనేయస్వామి దేవాలయ అభివృద్ధిలో ప్రతి ఒక్కరు పాలుపంచుకోవాలని కసాపురం ని అభివృద్ధి తీసుకొని పోయేందుకు తన వంతు కృషి చేస్తున్నానని ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం అన్నారు సోమవారం కసాపురం శ్రీ నెట్టికంటి ఆంజనేయస్వామి దేవాలయంలో జరిగిన సమావేశంలో ఆయన గ్రామస్తులతో మాట్లాడారు దేవాలయ అభివృద్ధికి ప్లానింగ్ను ప్రభుత్వం రూపొందించిందని దీంతో పాటు అభివృద్ధి పనులకు కూడా శ్రీకారం చుట్టిందని దీంతో రాబోయే రోజుల్లో దేవాలయం ఎంతో అభివృద్ధి చెంది అవకాశం ఆయన అన్నారు కసాపురం శ్రీ నెట్టికంటి ఆంజనేయస్వామి దేవాలయానికి రాష్ట్రంలోని ఎంతో పేరు ఉందని ముఖ్యంగా కర్ణాటక రాష్ట్రం నుంచి తమిళనాడు నుంచి తెలుగు రాష్ట్రాల నుంచి కూడా ఎంతో మంది భక్తులు స్వామివారిని దర్శించుకునేందుకు వస్తున్నారని దేవాలయము దిన దినము ఎంతో అభివృద్ధి చెందుతున్నదని రాబోయే దినాల్లో దేవాలయ మరింత అభివృద్ధి చెందుతుందన్నారు దేవాలయ గోడపత్రాలను ఆయన గ్రామస్తులతో పాటు విడుదల చేశారు

# శ్రీ శ్రీ శ్రీ కనకదుర్గమ్మ దేవస్థానంలో ప్రత్యేక పూజలు

**గ్రామ కమిటీ అధ్యక్షులు నల్లబోతుల వెంకటేశ్వర్లు.**

**పామూరు మండల, రిపోర్టర్ బండి రమేష్ (శుభోదయం న్యూస్):**

పామూరు మండల ఇన్నిమెర్ల గ్రామ టిడిపి నాయకులు, గ్రామ కమిటీ అధ్యక్షులు నల్లబోతుల వెంకటేశ్వర్లు విజయవాడ వెలసినటువంటి శ్రీ శ్రీ కనకదుర్గమ్మ తల్లి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు ఈ సందర్భంగా ఆలయ నిర్వహకులు నల్లబోతుల వెంకటేశ్వర్లు ఆలయ మర్యాదలతో సత్కరించి తీర్థ ప్రసాదాలు అందజేశారు ఈ కార్యక్రమంలో వారి వెంట వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.



# వార్డ్ మెంబర్ పిడుగు శ్రీనివాసులు జన్మదిన వేడుకల్లో పాల్గొన్న యాదవ రమా శ్రీనివాసులు, బొల్లా నరసింహారావు


**పామూరు మండల, రిపోర్టర్ బండి రమేష్(శుభోదయం న్యూస్):**



పామూరు తెలుగుదేశం పార్టీ నాయకులు,పామూరు పంచాయతీ వార్డు సభ్యులు పిడుగు శ్రీనివాసుల జన్మదినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కనిగిరి ఏఎంసీ చైర్మన్ యారవ రమాశ్రీనివాస్ ,పామూరు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు బొల్లా నరసింహారావు హాజరవడం జరిగింది.ఈ కార్యక్రమంలో పామూరు పట్టణం తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు సయ్యద్ అమీర్ బాబు గారు మాజీ కో ఆప్షన్ సభ్యులు ఖాజా రహంతుల్లా,మాజీ సర్పంచ్ కావిటి సుబ్బయ్య తూర్పు కోడిగుడ్లపాడు సర్పంచ్ దారపనెని కొండబాబు ఆర్ఆర్ రఫీ కావేరి రసూల్, హజరత్ రహంతుల్లా అస్లీమ్ వాయినేని రాఘవ మొబీనా మౌలాలి ఖాదర్ బాషా మరియు ఇతర నాయకులు శ్రేయోభిలాషులు పాల్గొనడం జరిగింది

# టి. చౌదరి వారి పల్లెలో హిందూ దేవాలయాలకు సంబంధించిన భూములు కబ్జా చేసిన నాయకులు

**బ్రహ్మంగారిమఠం, రిపోర్టర్ శివారెడ్డి(శుభోదయం న్యూస్ ):**



వైయస్సార్ కడప జిల్లా బ్రహ్మంగారిమఠం మండలం టి చౌదరి వారి పల్లె గ్రామ రెవెన్యూ లో ఉన్న హిందూ దేవాలయ సంబంధించిన భూములను కబ్జా చేసిన నాయకులు వేణుగోపాల స్వామి దేవస్థానం సర్వేనెంబర్ 2 లో ఏ 2.10 సెంట్లు ఈశ్వరి స్వామి దేవస్థానం సర్వేనెంబర్ 58 లో ఏ 0.27 సెంట్లు అచ్చమ్మ పేరంటాల దేవస్థానం సర్వే నెంబర్ 241 ఏ 4.95 సెంట్లు ఈశ్వర స్వామి దేవస్థానం సర్వేనెంబర్ 441 లో ఏ 3.14 సెంట్లు చంద్రమౌళీశ్వర స్వామి సర్వేనెంబర్ 447 ఏ 2.35 సెంట్లు మొత్తం ఏ 12.81 సెంట్లు భూమిని కబ్జాకు గురైనది. మైదుకూరు నియోజకవర్గం ఎమ్మెల్యే గౌరవనీయులైన పుట్టా సుధాకర్ యాదవ్ ఈ భూములను ఎంక్వయిరీ చేపించి కబ్జా గురైన భూములను టి చౌదరి వారి పల్లె గ్రామంలో ఉన్న శ్రీ అభయ రామ స్వామి గుడికి అప్పజెప్పాలని ప్రజలు కోరుకుంటున్నారు

# స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీలో రమా శ్రీనివాసులు, నరసింహారావు, హరిబాబు పాల్గొన్నారు

**పామూరు మండల, రిపోర్టర్ బండి రమేష్ (శుభోదయం న్యూస్):**



పామూరు పట్టణంలో కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ఉగ్ర నరసింహారెడ్డి ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రేషన్ సరఫరాలో అక్రమాలను అరికట్టేందుకు పామూరు మండల గ్రామంలో రేషన్ కార్డులు పంపిణీ కనిగిరి ఏఎంసీ చైర్మన్ యారవ రమాశ్రీనివాస్ డీ.వీ.పల్లి గ్రామం కంబాలదిన్నె గ్రామం పామూరు పట్టణంలో స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ మండల టిడిపి అధ్యక్షులు బొల్లా నరసింహారావు పామూరు సింగిల్ విండో అధ్యక్షులు ఉప్పలపాటి హరిబాబు పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు సయ్యద్ అమీర్ బాబు మండల టిడిపి ప్రధాన కార్యదర్శి షేక్ హాజీ గౌస్ నర్సింగ్ సాంబశివరావు పాల్గొని ఇంటింటికి స్మార్ట్ రేషన్ సరఫరాలో రేషన్ కార్డులు పంపిణీ నిర్వహించారు ఈ కార్యక్రమంలో పలువురు టిడిపి నాయకులు మెంట నరసింహారావు బండ్ల నారాయణ కావేరి రసూల్ షేక్ ఖాజా రహమతుల్లా కోడిగుంపల నాయిబ్ రసూల్ షేక్ ఖజా మొద్దీన్ (సలాం) ముబీనా మౌలాలి వీఆర్వో మనోజ్ కుమార్ చల్ల శ్రీనివాసులు గ్రామస్తులు పాల్గొన్నారు.

# అభివృద్ధిని ఓర్వలేక నాపై కుట్ర ఏ ఎంక్వయిరీ కైనా నేను సిద్ధం

**ఎమ్మెల్యే బొజ్జల. వెంకటసుధీర్ రెడ్డి**

**శ్రీకాళహస్తి, రిపోర్టర్ బాబు(శుభోదయం న్యూస్):**



శ్రీకాళహస్తి నియోజకవర్గ ఎమ్మెల్యే బొజ్జల.వెంకటసుధీర్ రెడ్డి పై జనసేన మాజీ ఇంచార్జ్ కోటా.వినుత సెల్ఫీ వీడియో, గతంలో ఆమె కారు డ్రైవర్‌గా పని చేస్తున్నటువంటి రాయుడు వీడియోలపై ఎమ్మెల్యే బొజ్జల వెంకటసుధీర్ రెడ్డి స్పందించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కోటా.వినుత శ్రీకాళహస్తి అభివృద్ధిని ఓర్వలేక ఏదో ఒక విధంగా నాపై బురదజల్లే విధంగా ఆమె కారు డ్రైవర్ రాయుడు దగ్గర వీడియోలు తీసి బెదిరించి ఏ.ఐ క్రియేషన్స్, మార్ఫింగ్ చేసి తీయించి నన్ను అప్రతిష్ట పాలు చేయాలని ఉద్దేశంతో ఈ విధంగా చేస్తున్నారని ఆరోపించారు.ఏ ఎంక్వైరీ కైనా నేను సిద్ధంగా ఉన్నానని ఆయన అన్నారు.తిరుపతి జిల్లా ఎస్పీ ఈ వీడియోలను పరిశీలించి ఆ వీడియో తీసిన ప్రదేశాల్లో ఉన్న ఫోన్ సిగ్నల్ ఆధారంగా ఎంక్వయిరీ చేసి దోషులను గుర్తించి కఠినంగా శిక్షించాలని ఎస్పీ కి తెలియజేశానని అన్నారు.కోటా .వినుత పథకం ప్రకారం పవిత్ర పుణ్యక్షేత్రమైన శ్రీకాళహస్తి పరువును దిగజారుస్తోందని అన్నారు.గతంలో ఎప్పుడూ ఇలాంటి హత్యలు జరగలేదని తెలిపారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా మా తల్లి, నేను ఆమె ఇంటికి వెళితే గేటు కూడా తీయలేదని అలాంటి సంస్కృతి ఆమెది అని అన్నారు. ఏది ఏమైనప్పటికీ పోలీసులు నిజ నిర్ధారణలు చేసి దోషులకు కఠినంగా శిక్షించాలని ఆయన తెలిపారు.

# వైయస్సార్సీపి డిజిటల్ బుక్ ని ఆవిష్కరించిన చింతల






**వెంకటగిరి నియోజకవర్గం, ఇంచార్జ్ విసీ సుబ్బరాయుడు(శుభోదయం న్యూస్):**

తిరుపతి జిల్లా వెంకటగిరి నియోజకవర్గం వైస్సార్సీపీ సమన్వయకర్త నేదురుమల్లి.రామ్ కుమార్ రెడ్డి సూచనలు మేరకు ఆదివారం డక్కిలి మండలం మోపూరులో వైస్సార్సీపీ పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి వైసీపీ డక్కిలి మండల అధ్యక్షులు చింతల శ్రీనివాసులు రెడ్డి అధ్యక్షతన వైయస్సార్సీపీ శ్రేణులు, కార్యకర్తలకు అండగా నిలిచేందుకు జగనన్న ప్రారంభించిన డిజిటల్ బుక్ "పోస్టర్ ను ఆవిష్కరిస్తారు. ఈ సందర్భంగా చింతల శ్రీనివాసుల రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో కూటమి పాలన ఎలా ఉందో ప్రజలకు తెలుసనీ.. వైస్సార్సీపీ శ్రేణులను ఇబ్బంది పెట్టె వారికీ భవిష్యత్ లో ఇబ్బందులు తప్పవని వైస్సార్సీపీ అధినేత మాజీ సి ఎం వైస్ జగన్ మోహన్ రెడ్డి హెచ్చరించరని. అందులో భాగంగానే ఆయన కార్యకర్తల కోసం డిజిటల్ బుక్ యాప్ ను లాంచ్ చేశారని తెలియజేసారు.. ఈ సందర్భంగా వైస్సార్సీపీ శ్రేణుల కోసం ప్రవేశపెట్టిన డిజిటల్ బుక్ గురించి వివరించేదుకు డక్కిలి మండలంలో సమావేశం ఏర్పాటు చేసి డిజిటల్ బుక్ పోస్టర్ ను అవిక్షరించారు. . కార్యకర్తల కోసం డిజిటల్ బుక్ జగన్ లాంచ్ చేసారని బాధితులు తమకు జరిగిన అన్యాయాని అందులో పోదు పర్చాలని కోరారు. మన ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ఈ పిర్యాదుల అన్నిటిపై కచ్చితంగా విచారణ ఉంటుందని తెలిపారు. వైసీపీ శ్రేణులపై కక్షపూరీతంగా వ్యవహరించిన వారిపై చట్టపరమైన చర్యలు తప్పవని హేచ్చరించారు.. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు వలిపి ఆంజనేయులు రెండవ ఉపాధ్యాయులు వెంకటరమణ యాదవ్ మాజీ మండల అధ్యక్షుడు వెలికంటి చెంచయ్య, దేవులపల్లి మాజీ సర్పంచ్ మదమాల నారాయణరెడ్డి, ముప్పల మురళీకృష్ణ, రమేష్ రెడ్డి,బాలకృష్ణ నాయుడు, వేణు నాయుడు,భాస్కర్ నాయుడు, మారలగుంట మాజీ సర్పంచ్ ప్రభాకర్, మజ్జిగ సీనయ్య,చిన్న రాజయ్య రాము వైసీపీ సీనియర్ నాయకులు యువనాయకులు, కార్యకర్తలు పార్టీ అభిమానులు భారీగా పాల్గొన్నారు.

# నకిలీ మద్యంతో అమాయక ప్రజలు బలి







**కర్నూలు జిల్లా, స్టాఫ్ రిపోర్టర్ పి నాగరత్నం (శుభోదయం న్యూస్):**

కోడుమూరులో నకిలీ మద్యంపై వైయస్ఆర్సీపీ పోరుబాట నారావారి నకిలీ మద్యంతో అమాయక ప్రజల ప్రాణాలు బలి తీసుకుంటున్నారని వైయస్ఆర్సీపీ కోడుమూరు నియోజకవర్గ ఇన్చార్జ్ డాక్టర్ ఆదిమూలపు సతీష్ మండిపడ్డారు. నకిలీ మద్యం తయారీని ఒక పరిశ్రమలా మార్చి, దానిని రాష్ట్రవ్యాప్తంగా సరఫరా చేస్తూ, ప్రజల ప్రాణాలు హరిస్తున్న టీడీపీ నాయకుల వైఖరి, కూటమి ప్రభుత్వ మద్యం విధానాలకు వ్యతిరేకంగా సోమవారం వైఎస్ఆర్సీపీ ఇన్చార్జ్ ఆదిమూలపు సతీష్ ఆధ్వర్యంలో పోరుబాట చేపట్టారు. పార్టీ ఎస్ఈసీ సభ్యులు, మాజీ కుడా చైర్మన్, కోడుమూరు నియోజకవర్గ సమన్వయకర్త కోట్ల హర్షవర్ధన్రెడ్డి ఆదేశాల మేరకు కోడుమూరు పట్టణంలో భారీ ఎత్తున నిరసన ర్యాలీ చేపట్టి, ఎక్సైజ్ శాఖ కార్యాలయాల ఎదుట ధర్నా చేశారు. అనంతరం ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ అధికారులకు వైఎస్ఆర్సీపీ నాయకులు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా డాక్టర్ ఆదిమూలపు సతీష్ మాట్లాడుతూ.. వైఎస్ఆర్సీపీ ఐదేళ్ల పాలనలో ప్రజలకు మద్యాన్ని దూరం చేసి వారి ఆరోగ్యాన్ని వైఎస్ జగన్ కాపాడారని తెలిపారు. ఏపీలో 43వేల బెల్ట్ షాపులు తొలగించిన ఘనత వైఎస్ జగన్దే అన్నారు. మద్యం దుకాణాలను మూసేశారని గుర్తు చేశారు. ఇవాళ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ప్రతి ఊర్లోను బెల్ట్షాపులు వెలిశాయన్నారు.రాష్ట్రాన్ని దోచుకోవడానికే ఈ నారా వారి కూటమి పని చేస్తుందని విమర్శించారు. కల్తీ మద్యం తయారు చేసి బెల్ట్ షాపులు, బార్లు, పర్మిట్ రూము ద్వారా ప్రజల వద్దకు చేరుస్తున్నారని ఆరోపించారు. చంద్రబాబు కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాకే ఈ కల్తీ మద్యం, గంజాయి, డ్రగ్స్ విచ్చలవిడిగా పెరిగిపోయాయని దుయ్యబట్టారు. వీటివల్ల మహిళల మాన, ప్రాణాలకి హాని కలుగుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. చంద్రబాబు అధికారంలోకి వచ్చాక ఏడాదిలో 21 శాతం గంజాయి డ్రగ్స్ అక్రమ మద్యం కేసులు పెరిగాయని సాక్షాత్తు ప్రభుత్వ లెక్కలు చెబుతున్నాయని గుర్తు చేశారు. రాష్ట్రంలో నకిలీ మద్యం ఏరులై పారుతుందని పేర్కొన్నారు. నకిలీ మద్యంతో ప్రజల ఆరోగ్యం క్షీణిస్తుందని, ఈ కేసును సీబీఐకి అప్పగించాలని, ఎన్ బ్రాండ్ మద్యాన్ని వెంటనే నిలుపుదల చేయాలని ఆదిమూలపు సతీష్ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కోడుమూరు జడ్పిటిసి రఘునాథరెడ్డి, వైస్ ఎంపీపీ బోయ మాధవి, ఎంపీటీసీ అనురాధ, రాష్ట్ర విద్యార్థి విభాగం అధికార ప్రతినిధి గౌతం, రైతు విభాగం జిల్లా ప్రధాన కార్యదర్శి కృష్ణారెడ్డి, జిల్లా ప్రచార విభాగం కార్యదర్శి నరసింహారెడ్డి, మైనార్టీ విభాగం జిల్లా కార్యదర్శి మక్బుల్, సాహిద్ దివాకర్ రెడ్డి, యువజన విభాగం ఉపాధ్యక్షులు సోమశేఖర్ రెడ్డి కార్మిక శాఖ విభాగం ఉపాధ్యక్షులు ఆదాం జిల్లా రైతు విభాగం ప్రధాన కార్యదర్శి కృష్ణారెడ్డి, కృష్ణాపురం సర్పంచ్ శ్రీనివాసరెడ్డి, వేణుగోపాల్ రెడ్డి జిల్లా కార్యదర్శిలు శివ రాముడు, ప్రభాకర్, కోడుమూరు, సి బెలగల్ కర్నూలు, గూడూరు మండల కన్వీనర్లు రమేష్ నాయుడు సోమశేఖర్ రెడ్డి, మోహన్ బాబు, రామాంజనేయులు, కోడుమూరు నియోజకవర్గ యువజన విభాగం అధ్యక్షులు ఎంకే వెంకటేష్ సాంస్కృతిక విభాగం అధ్యక్షులు ప్రవీణ్ కుమార్, మైనార్టీ విభాగం అధ్యక్షులు బందే నవాజ్, ఆర్టిఐ విభాగం అధ్యక్షులు జగదీష్, వాలంటరీ విభాగం అధ్యక్షులు మల్లికార్జున, వికలాంగుల విభాగం అధ్యక్షులు మునెప్ప, చేనేత విభాగం అధ్యక్షులు లింగమూర్తి, దస్తగిరి,ఉప సర్పంచ్ మాదాలు, సమరసింహారెడ్డి, ప్యాలకుర్తి రామకృష్ణారెడ్డి,రవికుమార్ రెడ్డి, భాస్కర్ రెడ్డి, రామకృష్ణారెడ్డి, భాస్కర్ రెడ్డి, మాధవ స్వామి, బోయ వెంకటేష్, రమేష్, కోటేశ్వర్ రెడ్డి, అజీవుల్లా, రామచంద్ర, రంగనాయకులు, తిరుమలేష్, నాగరాజు, ఎంపీటీసీ సందప్ప, మునాగల సర్పంచ్ గోపాల్, ప్రసాదు, కర్నూలు ఎస్సీ సెల్ అధ్యక్షులు వెంకటేశ్వర్లు, గూడూరు ఎస్సీ సెల్ అధ్యక్షులు నరేష్, కైలాస్, మాజీ సర్పంచ్ సూర్యనారాయణ, వార్డ్ నెంబర్ హనుమంతు, శ్రీనివాసులు, శివశంకర్, జాకీర్, నాయకులు, కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# అక్టోబర్ 14న గౌతమ బుద్ధుని విగ్రహావిష్కరణ

**వెంకటగిరి నియోజకవర్గం, ఇంచార్జ్ విసీ సుబ్బరాయుడు(శుభోదయం న్యూస్):**



తిరుపతి జిల్లా, డక్కిలి మండలం తిరుపతి జిల్లా అంబేద్కర్ ధర్మ పోరాట సమితి (ఏ. డి. పి. ఎస్ )అధ్యక్షులు గుండవోలు గోపాల్ మాట్లాడుతూ డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 1956 అక్టోబర్ 14న నాగపూర్ నందు బౌద్ధాన్ని తీసుకుని ఐదు లక్షలు మందికి బౌద్ధాన్ని స్వీకరింపచేసి కుల నరకం నుండి విముక్తి కలిగించారు. అంబేద్కర్ ఆలోచన విధానాన్ని ఆయుధంగా స్వీకరించిన మాస్టర్ ఇంగిలాల రామచంద్రరావు 1995 అంబేద్కర్ ధర్మ పోరాట సమితి స్థాపించి ఇప్పటికీ అనేక దపాలుగా సామూహిక బౌద్ధ దీక్ష కార్యక్రమాలు జరిపి, సుమారు 18 వేల మందికి బౌద్ధాన్ని స్వీకరింపజేసి సామాజిక సమానత్వాన్ని కి పునాదులు వేశారు. నాడు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ బౌద్ధాన్ని స్వీకరింప చేస్తే నేడు రెండు తెలుగు రాష్ట్రాల్లో అంబేద్కర్ ధర్మ పోరాట సమితి (ఏ. డి. పి. ఎస్ )ద్వారా మాస్టర్ ఇంగిలాల రామచంద్రరావు నాయకత్వంలో బౌద్ధాన్ని స్వీకరింప చేయడం చారిత్రాత్మక ఘట్టం. అందులో భాగంగా డక్కిలి మండలం, వేంబులూరు అంబేద్కర్ నగర్ నందు అంబేద్కర్ ధర్మ పోరాట సమితి (ఏ. డి. పి. ఎస్ )ఆధ్వర్యంలో అక్టోబర్ 14న ఉదయం"11 గంటలకు "గౌతమ బుద్ధుని విగ్రహావిష్కరణ జరుగుతున్నదని తెలిపారు. మరియు ఈ ఆవిష్కరణకు ఇండోర్ బౌద్ధ విహార్ నాగపూర్ మహారాష్ట్ర నుండి గౌరవనీయులు శ్రీ బంతేజి దమ్మానంద విచ్చేయుచున్నారు ముఖ్య అతిథులుగా అంబేద్కర్ ధర్మ పోరాట సమితి వ్యవస్థాపక అధ్యక్షులు (ఏ. డి. పి. ఎస్ ) ఇంగిలాల రామచంద్ర రావు మరియు అంబేద్కర్ ధర్మ పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు ఎరబోతు సుబ్రహ్మణ్యం ప్రత్యేక ఆహ్వానితులుగా అంబేద్కర్ ధర్మ పోరాట సమితి కార్యవర్గ సభ్యులు చిట్టేటి రమణయ్య, నిజమాల ప్రసాద్, జంగిటి వెంకటయ్య విచ్చేయుచున్నారు. కావున డక్కిలి మండలం మరియు వెంకటగిరి నియోజకవర్గ పరిధిలోని అంబేద్కర్ ధర్మ పోరాట సమితి నాయకులు, కార్యకర్తలు, అంబేద్కర్ బుద్ధిష్టులు, దళిత బహుజనులు, మేధావులు, నాయకులు, కార్యకర్తలు అందరూ విచ్చేసి గౌతమ బుద్ధుని విగ్రహ ఆవిష్కరణ సభను జయప్రదం చేయవలసిందిగా కోరడం జరిగింది.

## ప్రకృతి వ్యవసాయ ఉత్పత్తులు

**కర్నూలు జిల్లా, స్టాఫ్ రిపోర్టర్ పి నాగరత్నం(శుభోదయం న్యూస్):**




సి.బెళగల్ మండలంలోని స్థానిక తహసిల్దార్ కార్యాలయం నందు మండల వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో ప్రతి సోమవారం ప్రజా పరిష్కార వేదిక సందర్భంగా ప్రకృతి వ్యవ సాయ ఉ త్పత్తుల స్టాళ్ల ఏర్పాటు చేశారు. సి.బెళగల్ మండల పరిధిలోని కొండా పురం, ముడుమాల, కంపాడు గ్రామాల పరిధిలో ప్రకృతి వ్యవసాయ పద్ధతుల ద్వారా పండించిన" కూరగాయలను, ఆకుకూరలను ప్రతి, సోమవారం స్థానిక తహసిల్దార్ కార్యాలయంలో అమ్మడం జరుగుతుందని, కావున మండల పరిధిలోని ప్రజలు ఈ అవకాశాన్ని సద్విని యోగం చేసుకొని విషరహిత కూరగాయలను ఆకు కూరలను తీసుకోవాలని కూరగాయలు పండించే రైతులు ప్రజలకు సూచించారు. ఈకార్యక్రమంలో ప్రకృతి వ్యవసాయ ఉత్పత్తులు రైతులు పాల్గొన్నారు.

## మండల భవిత కేంద్రంలో దివ్యాంగులకు ఫిజియోథెరపీ

**కర్నూలు జిల్లా, స్టాఫ్ రిపోర్టర్ పి నాగరత్నం(శుభోదయం న్యూస్):**



సి బెళగల్ మండల కేంద్రంలోని భవిత కేంద్రంలో మండల విద్యాశాఖ ఆధ్వర్యంలో మండలములోని దివ్యాంగులకు ఫిజియోథెరపీ డాక్టర్ వీరేష్ ఫిజియోథెరపీ నిర్వహించారు, అనంతరం ఆయన మాట్లాడుతూ మండలంలోని దివ్యాంగులు ప్రతి సోమవారం మండల భవిత కేంద్రంలో ఫిజియోథెరపీ నిర్వహిస్తున్నామని ఈ అవకాశాన్ని మండలంలోని దివ్యాంగులు ఉపయోగించుకోవాలని తెలియజేశారు ,ఈ కార్యక్రమంలో ఐ.ఇ.ఆర్.టి టీచర్ బి సోమశేఖర్ రెడ్డి మరియు యం మద్దిలేటి దివ్యాంగులు పాల్గొన్నారు.

## మేము చెప్పిందే వేదం అంటున్న ఎలక్ట్రికల్ అసిస్టెంట్ ఇంజనీర్ హెల్పర్

**బెల్లంకొండ, రిపోర్టర్(శుభోదయం న్యూస్):**



శేషయ్య మండలంలోని చంద్రాజుపాలెం గ్రామంలో విద్యుత్ శౌర్యం గురవుతున్న అరికట్టని అధికారులు చట్టం వారి చుట్టంములపనిచేస్తున్న విద్యుత్తు.. సంవత్సరాలు గడుస్తున్న మామూళ్ల మత్తులో విద్యుత్ అధికారులు పై ఎవరు ఆరోపణ చేసిన వారిపై కక్ష సాధింపులు జరుగుతాయని అలాగే చంద్రాజుపాలెంఎస్సీ కాలనీ పై విద్యుత్ విజిలెన్స్ దాడులు నిర్వహించడం జరిగింది ఎస్సీలకు ప్రభుత్వము 200యూనిట్లు వరకు రాయితీ ఇవ్వడం జరిగిందని ప్రభుత్వాలు ఉత్తర్వులను కూడా లెక్క చేయకుండా అధికారులు దాడులు జరిపించారు ఇదే గ్రామంలో వారికి సంబంధించిన కొందరికి మీటర్లు కూడా లేకుండా సంవత్సరాలు ఉచిత కరెంటును అందిస్తున్న విద్యుత్తు క్షేత్రస్థాయి సిబ్బంది మరియు మండల లోని వివిధ వ్యవసాయ బోర్లు కూడా ఎటువంటి అనుమతులు లేకుండా మామూలుమత్తులో మునిగి తేలుతున్న విద్యుత్ అధికారులు పై చర్యలు చేపట్టాలని గ్రామస్తులు ఇటువంటి అధికారులపై చర్యలు చేపట్టాలని ఆరోపిస్తున్నారు

## బద్వేల్లో నకిలీ మద్యం వ్యతిరేక నిరసన ర్యాలీ

**ఎమ్మెల్సీ డీసీ గోవిందరెడ్డి, ఎమ్మెల్యే డాక్టర్ సుధమ్మ ఆధ్వర్యంలో భారీ ర్యాలీ**

**బద్వేల్ నియోజకవర్గం, రిపోర్టర్ శివారెడ్డి(శుభోదయం న్యూస్):**




బద్వేల్లో నకిలీ బ్రాండ్ మద్యం వల్ల ప్రజలు ప్రాణాలు కోల్పోతున్న నేపథ్యంలో, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఎమ్మెల్సీ డీసీ గోవిందరెడ్డి, ఎమ్మెల్యే డాక్టర్ సుధమ్మ నేతృత్వంలో భారీ నిరసన ర్యాలీ జరిగింది. సిద్ధవటం రోడ్డులోని వైఎస్ఆర్ విగ్రహం వద్ద ప్రారంభమైన ఈ ర్యాలీ ఎక్సైజ్ కార్యాలయం వరకు ఉత్సాహంగా సాగింది. ర్యాలీ అనంతరం నేతలు ఎక్సైజ్ అధికారులకు వినతిపత్రం అందజేశారు. కల్తీ మద్యం తయారీ, పంపిణీలో కూటమి ప్రభుత్వ నేతలే పాలుపంచుకున్నారని ఆరోపిస్తూ, వెంటనే సీబీఐ విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. గోవిందరెడ్డి, సుధమ్మ మాట్లాడుతూ ం రాష్ట్రంలో నకిలీ మద్యం అక్రమాలకు టీడీపీ నేతలే కారణమని, ప్రభుత్వ ఖజానాకు నష్టం కలుగుతోందని విమర్శించారు. వైన్షాపులు, బార్లు, బెల్టు షాపులపై కఠిన చర్యలు తీసుకోవాలని, ప్రజల ఆరోగ్యం కోసం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పోరాటం కొనసాగిస్తుందని తెలిపారు.

# విజృంభిస్తున్న అంటూవ్యాధులు గ్రామాల్లో పడకేసిన పారిశుధ్యం

బెల్లంకొండ, రిపోర్టర్(శుభోదయం న్యూస్):

మండల కేంద్రంతోపాటు గ్రామాల్లో దోమల నివారించడం అధికార యంత్రాంగం తూతూ మంత్రంగా చర్యలు చేపడుతుందని పలు గ్రామాల్లో పారిశుధ్యం లోపాలతో విజృంభిస్తున్న అంటూ వ్యాధులు డెంగు మలేరియా చికెన్ గునియా వ్యాధులు పట్ల అప్రమత్తంగా ఉండాల్సినటువంటి వ్యాధులు పట్ల ఆరోగ్యశాఖ నిబంధనలకు తూట్లు పొడిచినట్లు వ్యవహరించడంలో గ్రామాల్లో పారిశుధ్యం మురికి నీరు ప్రవహించడం ద్వారా వివిధ అంటూ రోగాలకు వస్తున్నాయ గ్రామంలో సుమారుగా 50 నుంచి 100 మంది జ్వరాలతో అలమటిస్తున్నారని డెంగ్యూ మలేరియా చికెన్ గునియా మరియు ఇతర అంటు వ్యాధులు వచ్చాయని భయపడుతూ చంటి పిల్లలతో భయభ్రాంతులకు గురిచే గురవుతున్నారు ప్రభుత్వం పారిశుధ్యం పై స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తున్నప్పటికీ ఆరోగ్య సిబ్బంది సూచనలు సలహాలు ఇవ్వడానికి కూడా గ్రామాల వైపు తిరిగి చూడకుండా ఉండడం గమనార్హం ఆరోగ్య శాఖ పలు గ్రామాల్లో పర్యటించి సూచనలు సలహాలు ఇచ్చి అంటు వ్యాధులు ప్రబలకుండా చర్యలు చేపడితే కొంతవరకు అంటువ్యాధులు అరికట్టే అవకాశం ఉంటుందని ప్రజలు కోరుతున్నారు ప్రతి గ్రామంలో చిన్నలు పెద్దలు తో పాటు వృద్ధులు జ్వరాలు బారి నుండి తగ్గుతూ వస్తున్న జరాలతో దగ్గులు వ్యాధులతో ఇబ్బందులకు గురవుతున్నారు సంబంధిత ఆరోగ్యశాఖ తూతూ మంత్రంగా క్లినిక్ లో సమయపాలన పాటించకుండా వారి




ఇష్టానుసారంగా వస్తున్న పట్టించుకునే అధికారులు ఇక్కడ లేరు ప్రభుత్వాలు వైద్య మరియు పోలీస్ అత్యవసర సేవలందిస్తున్న అందరికీ నిబంధనలు మండల ఉండాలని నిబంధనలు ఉన్నప్పటికీ ఆ నిబంధనలను కొంతవరకే పని చేస్తాయని జిల్లా ఆరోగ్యశాఖ అధికారి సిబ్బందికి తొత్తుగా వ్యవహరిస్తుండు అంతర్యం ఏమిటి మండల ప్రజలు ప్రశ్నించారు ఏది ఏమైనా అధికార పార్టీ నాయకులు చొరవ తీసుకొని మండల హెడ్ క్వార్టర్లు హెల్త్ సిబ్బంది మరియు గ్రామాల్లో నివాసం ఉండే ఏర్పాట్లు స్థానిక శాసనసభ్యులు చొరవ తీసుకొని మండలంలోని ఆరోగ్య సిబ్బంది నివాస్కున్నట్లుగా చర్యలు చేపట్టాలని మన ప్రజలు కోరుతున్నారు

## మెగా డీఎస్సీ ద్వారా కోయిలగూడెం మండలంలో 14 మంది నూతన ఉపాధ్యాయులు

ఏలూరు జిల్లా, ప్రతినిధి- ప్రసాద్
( శుభోదయం న్యూస్ ):

మెగా డి.ఎస్.సి. 2025 ద్వారా కొయ్యలగూడెం మండలంలో 14 మంది ఉపాధ్యాయులు నూతనంగా విధులలో చేరియున్నారని మండల విద్యాశాఖాధికారి జే. సురేష్ బాబు తెలియజేసియున్నారు. వీరిలో స్కూల్ అసిస్టెంట్ ఫిజికల్ ఎడ్యుకేషన్ 06, స్కూల్ అసిస్టెంట్ ఫిజికల్ సైన్స్ 02, స్కూల్ అసిస్టెంట్ హిందీ 1, స్కూల్ అసిస్టెంట్ ఇంగ్లీష్ 1, స్కూల్ అసిస్టెంట్ హిందీ 01, స్కూల్ అసిస్టెంట్ మాథ్స్ 1, స్కూల్ అసిస్టెంట్ సోషల్ 1, ఎస్.జి.టి లు 02 చేరగా వీరు మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాల కుంతల గూడెంలో 03, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల యర్రంపేటలో 03, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కన్నాపురంలో 02, జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల పరింపూడిలో 02, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బోడిగుడెంలో 01, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వేదాంతపురంలో 01, ప్రభుత్వ ఉన్నత పాఠశాల కొయ్యలగూడెంలో 01, మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల శ్రీరంగపట్నంలో 01 మొత్తం 14 మంది విధులలో చేరియున్నారని మండల విద్యాశాఖ అధికారి తెలియజేయడమైనది.

## శ్రీ వెంకటేశ్వర ఆన్లైన్ సర్వీస్ మరియు జిరాక్స్ ప్రారంభం

బద్వేల్ నియోజకవర్గం, రిపోర్టర్ శివారెడ్డి
(శుభోదయం న్యూస్ ):






కడప జిల్లా బద్వేల్ నియోజకవర్గంలో పోరుమామిళ్ల రోడ్డులో పాత గాంధీ బొమ్మ దగ్గర శ్రీ వెంకటేశ్వర ఆన్లైన్ సర్వీస్ మరియు జిరాక్స్ సెంటర్ ప్రారంభించారు. ఇక్కడ అన్ని ఆన్లైన్ సర్వీసులు ఆధార్ కార్డులో పాన్ కార్డులు ఉద్యమం సర్టిఫికెట్లు మనీ ట్రాన్స్ఫర్ రైల్వే టికెట్స్ విమానం టికెట్స్ మొదలైనవన్నీ ఆన్లైన్ సర్వీసులు చేయబడును..

## అభివృద్ధి కార్యక్రమాలలో మరో మైలు రాయి నగరవనం మంజూరు

చింతలపూడి శాసనసభ్యుల

ఏలూరు జిల్లా, ప్రతినిధి- ప్రసాద్
(శుభోదయం న్యూస్):

ఎప్పుడు వినూత్నంగా ఆలోచించే ఎమ్మెల్యే రోషన్ కుమార్ ఈ ప్రాంతంలో ఉన్న వనరులను వినిగించు కునే విధంగా మరియు ప్రజలకు ఆటవిడుపు, వినోదం అందించటంతో పాటు ప్రభుత్వ లక్ష్యాన్ని సాధించే దిశగా సహజ అడవుల సంరక్షణలో భాగంగా నగర వనం మంజూరు చేయించారు. 50 హెక్టార్ల విస్తీర్ణంలో ఏర్పాటు చేసే ఈ నగరవనం ప్రాజెక్టుకు ప్రభుత్వం నుండి రెండు కోట్ల మేర నిధులు మంజూరు అయ్యాయి. చింతలపూడి ప్రాంతంలో ప్రజలకు ఆటవిడుపు వినోదం గా ఉండబోయే ఈ నగర వనం ఏర్పాటుకు సంబంధించి సోమవారం సచివాలయంలో అటవీ శాఖకు చెందిన ప్రిన్సిపల్ చీఫ్ కన్సర్వేటర్ డాక్టర్ పి.వి. చలపతిరావు ని మరియు ప్రభుత్వ



సలహాదారు శ్రీ పి. మల్లికార్జునరావు ని కలిసి సుదీర్ఘంగా చర్చించారు. అంతేకాకుండా అటవీ శాఖ ద్వారా జరుగుతున్న వివిధ కార్యక్రమాల అమలు తీరుపై చర్చించారు. అడవుల సంరక్షణ, పర్యావరణం పరిరక్షణ తదితర అంశాలపై వారి ఇరువురీ తో చర్చించారు

## ప్రభుత్వ ఆసుపత్రిలో పనిచేస్తున్న పారిశుద్ధ్య కార్మికుల పెండింగ్ జీతాలు విడుదల చేయాలి

ఏలూరు జిల్లా, ప్రతినిధి -ప్రసాద్
(శుభోదయం న్యూస్):

ఏలూరు జిల్లా చింతలపూడి స్థానిక ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో పనిచేస్తున్న పారిశుద్ధ కార్మికుల పెండింగ్ జీతాలు మరియు పెండింగ్ పీఎఫ్ లను విడుదల చేయాలని కోరుతూ ఈరోజు స్థానిక చింతలపూడి ఏరియా ఆసుపత్రి నందు పారిశుద్ధ్య కార్మికులు ధర్నా నిర్వహించారు ఈ సందర్భంగా పారిశుద్ధ్య కార్మికుల సంఘం ఏఐటియుసి అనుబంధం శాఖ అధ్యక్షురాలు తొర్లపాటి మరియమ్మ మాట్లాడుతూ గత మూడు నెలలుగా పెండింగ్ జీతాలు విడుదల చేయాలని 15 నెలల పిఎఫ్ బకాయిలు విడుదల చేయాలని ఆమె ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సంవత్సరం కాంట్రాక్టర్ వ్యవస్థ మారినప్పటికీ మళ్లీ అదే కాంట్రాక్టుకి టెండర్ వచ్చిన పాత బకాయిలు విడుదల చేయకుండా పాత బిఎఫ్ లు విడుదల చేయకుండా అదే కాంట్రాక్టర్ కే టెండర్లు ఇవ్వడం ఎంతవరకు సమంజసం అని




ఆమె రాష్ట్ర ప్రభుత్వాన్ని జిల్లా వైద్య అధికారులను ప్రశ్నించారు ఆ కాంట్రాక్టర్ పెండింగు బిల్లులు చెల్లించకుండా అతనికి కే కాంట్రాక్టర్ ఇవ్వడం వెనుక జిల్లా వైద్యాధికారుల ప్రమేయం ఉందని. తక్షణం కాంట్రాక్టర్ ని మార్చి పాత బకాయిలు చెల్లించి కొత్త కాంట్రాక్టర్కు అవకాశం ఇవ్వాలని ఈ సందర్భంగా జిల్లా వైద్యాధికారులకు సూచించారు ఈ ధర్నాలో రాజు,నాగరాజు, కుమారి తదితర పారిశుద్ధ్య సిబ్బంది పాల్గొన్నారు

# గోదావరిని తలపిస్తున్న కొయ్యలగూడెం నుండి కన్నాపురం వెళ్లే ప్రధాన రహదారులు

ఏలూరు జిల్లా, ప్రతినిధి -ప్రసాద్(శుభోదయం న్యూస్):

శనివారం జిల్లాలో తెల్లవారుజాము ఐదున్నర గంటల సమయం నుంచి ఎడతెరిపి లేకుండా కురిసిన భారీ వర్షానికి కొయ్యలగూడెం నుండి కన్నాపురం వెళ్లే రహదారి కొయ్యలగూడెం మహాలక్ష్మి థియేటర్ వద్దనుండి అంకాల గూడెం గ్రామం వరకు గోదావరిని తలపించే విధంగా రోడ్డు జలమాయమైంది. ఈ రోడ్డుపై నీరు అధికంగా ఉండటం వలన రాకపోకలకు అంతరయం ఏర్పడింది. అంకాల గూడెం శివాలయం దగ్గర్లో ఉన్న నూతికుంట చెరువు నుంచి నీరు పంట కాలువలకు వెళ్లే కాలువ పుడికలు తీయకపోవడం వలన నీరు అంతా పొలాల పైనుంచి రోడ్డుపైకి అధికంగా రావడం జరిగింది. రోడ్డుకు ఇరువైపులా ఆక్రమణలు ఆక్రమించుకోవడమే నీరు నిలవడానికి గల ప్రధాన కారణం అని గ్రామస్తులు వాహన చోదకులు, ప్రయాణికులు తెలుపుతున్నారు. అపోలో స్కూల్ వద్ద నుండి అంకాల గూడెం గ్రామం వరకు రోడ్డుకు ఇరువైపులా ఎత్తుగా రోడ్డుపై ఆక్రమణలు నిర్మించడం పట్ల నీరు వెళ్లడానికి వీలు లేకపోవడంతో రోటంత గోదావరి నదిని తలపించే విధంగా జలమాయమైంది. కురిసిన భారీ వర్షానికి మండలంలో సుమారు 40 శాతం వరకు వర్షపాతం నమోదవడం జరిగింది. సంబంధిత అధికారులు రోడ్డుపై ఆక్రమణలు చేపట్టిన దుకాణాలను తొలగించి రోడ్డుకు ఇరువైపులా డ్రైనేజీని నిర్మిస్తే రోడ్డు వర్షపు నీరు ముంపునకు గురికాకుండా ఉంటుందని గ్రామస్తులు తెలుపుతున్నారు. అంకాల గూడెం ఎస్సీ కాలనీలో కూడా వర్షపు నీరుకు రోడ్లన్నీ పూర్తిగా మునిగిపోయాయి. ముంపునకు గురవుతున్న



ప్రాంతాలను పరిశీలించి అధికారులు తగు చర్యలు తీసుకోవాలని కొయ్యలగూడెం, అంకాల గూడెం గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

## బ్రహ్మంగారిమఠం నూతన ఎంపీడీవోగా వై రామచంద్ర రెడ్డి నియామకం

బద్వేల్ నియోజకవర్గం, రిపోర్టర్ శివారెడ్డి(శుభోదయం న్యూస్):



ఈరోజు నూతన ఎంపీడీవో వై. రామచంద్రారెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి పట్టు శాలువా, పూలమాలతో ఘనంగా సన్మానించిన మండల తెదేపా అధ్యక్షుడు చెన్నుపల్లె సుబ్బారెడ్డి మండల తెదేపా నాయకుడు కానాల మల్లికార్జున రెడ్డి పూజా శివ, మేకల సుధాకర్, నాగయ్య, గంగరాజు, రేకులకుంట శివ, రామాంజనేయులు తదితరులు.

## అవాంఛనీయ క్రాకర్లు ఉత్పత్తి-నిల్వలపై ప్రత్యేక డ్రైవ్ ప్రజలకు హెచ్చరిక

ఏలూరు జిల్లా, ప్రతినిధి -ప్రసాద్
(శుభోదయం న్యూస్ ):



ఏలూరు జిల్లా జంగారెడ్డిగూడెం సబ్ డివిజన్, చింతలపూడి దీపావళి వేళల్లో అనాథరైజ్డ్ క్రాకర్స్ తయారీ సాహసోపేత కార్యకలాపాలపై నియంత్రణకు ప్రత్యేక డ్రైవ్ నిర్వహించింది అధికారులు. స్థానిక సీఐ, ఎస్ఐ మరియు రెవెన్యూ సిబ్బందితో కలిసి నిర్వహించిన తనిఖీల్లో అనధికారికంగా క్రాకర్లు తయారు చేసి నిల్వచేయబడిన ప్రగడవరం మూడు స్థలాల్లో సుమారు ఐదు లక్షల రూపాయుల విలువకు సమీపంగా ఉన్న క్రాకర్లు స్వాధీనం తీసినట్టు అధికారులు తెలిపారు. ప్రమాదకరమైన విధానంలో క్రాకర్లు తయారు చేయడం మరియు అనధికారకంగా నిల్వ చేయడం నేరం ప్రస్తుతం స్వాధీనం చేసుకున్న క్రాకర్స్ పూర్తి లెక్కింపు జరుపుకుంటున్నట్లు, దస్తావేజు సిద్ధం చేసిన తర్వాత వాటిని కోర్టుకు సమర్పించి తరువాత అవసరమైన విధంగా డిస్పోజల్ చేయబడుతుందని తెలిపారు.పోలీసు అధికారులు ప్రజలకు ఇచ్చిన సూచనలు ముఖ్యంగా ఇవే ఎవరైనా అనధికారికంగా క్రాకర్లు తయారు చేయకూడదు లేదా నిల్వ చేయకూడదు అట్ట చేసిన వారిపై చట్టపరమైన కేసులు కట్టబడును అని అధికారులు తెలియజేశారు

## ఈదులగుంటలో ఆగని భూ కబ్జాలు పట్టించుకోని రెవెన్యూ అధికారులు

తొట్టంబేడు, రిపోర్టర్ బాబు(శుభోదయం న్యూస్):



మండలంలోని తొట్టంబేడు పంచాయతీ ఈదులగుంట చెరువులో గత నెల రోజుల వరస కబ్జాలు జరుగుతూ ఉన్నాయి. ప్రోక్లైన్లు, ట్రాక్టర్ల సహాయంతో మట్టిని నింపుతో ప్లాట్లురూపంలో కబ్జాలు చేస్తున్నారు.శని,ఆదివారాలు సెలవు రోజులు కావడంతో కబ్జాను వేగవంతం చేసి సోమవారం దర్జాగా ప్రోక్లైన్లు పెట్టి చదన చేశారు.అధికారులకు తెలియపరచినప్పటికీ నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని స్థానికులు చెప్తున్నారు.తాహసిల్దార్ కార్యాలయానికి కూతవేటు దూరంలో ఉన్న ఈదులకుంట చెరువులో భారీగా కబ్జాలు జరుగుతున్నాయి.శ్రీకాళహస్తి పట్టణానికి సమీపంలో ఉండడంతో లక్షలు విలువ పలుకుతూ ఉన్నది అందువలన అందరి దృష్టి ఈధులగుంట చెరువు పై పడింది.ఇకనైనా కూటమి నాయకులు, జిల్లాస్థాయి అధికారులు చొరవ తీసుకొని కబ్జాలు చేసే వారిపై కఠిన చర్యలు తీసుకొని ఈ కబ్జాలకు ఉపయోగిస్తున్న ట్రాక్టర్లు, ప్రోక్లైన్లపై కూడా జరిమానాల విధించాలని స్థానికులు,మండల ప్రజలు కోరుతున్నారు.

## సర్పంచులకు సుస్థిరాభివృద్ధి, లక్ష్యాల స్థానికరణపై శిక్షణ

తొట్టంబేడు, రిపోర్టర్ బాబు (శుభోదయం న్యూస్):




మండల పరిషత్ సమావేశ మందిరంలో సుస్థిరాభివృద్ధి,లక్ష్యాల స్థానికీకరణ శిక్షణ కార్యక్రమంలో భాగంగా తొట్టంబేడు మండల సర్పంచులకు 8 అంశములపై రెండు రోజులు పాటు శిక్షణ కార్యక్రమంలో భాగంగా మొదటి రోజు మూడు అంశాలపై శిక్షణ ఇవ్వడం జరిగింది.మొదటగా పేదరిక రహిత జీవన నిర్మాణంకు గ్రామ పంచాయతీ ఏ విధంగా ప్రణాళిక ఏర్పాటు చేయాలి అనే అంశంపై శిక్షణ ఇవ్వడం జరిగింది.రెండవ అంశం అరోగ్యకర పంచాయతీ నిర్మాణముకు గ్రామ పంచాయతీ అభివృద్ధి కార్యక్రమాలు ప్లాను మ్యాపింగ్ వేసుకోవడం మొదలైన కార్యక్రమాలు, మూడవది నీటి సమృద్ధి నిల్వలకు పంచాయతీ చేపట్టవలసిన కార్యక్రమాలు ప్లాన్ ప్రకారం చేయడం జరిగింది.మిగిలిన ఐదు అంశాలపై రెండవ రోజు శిక్షణ కార్యక్రమం ఉంటుందని ఎంపీడీవో సురేంద్రనాథ్ తెలిపారు.ఈ కార్యక్రమంలో ఏవో రవి, శరత్ ,వినోద్,వాసు తదితరులు పాల్గొన్నారు.

## చీరాల బీచ్ లో ఐదుగురు యువకులు మృత్యువాత బాధాకరం

బాపట్ల జిల్లా(శుభోదయం న్యూస్):



చీరాల పరిసర ప్రాంతాల్లో ఉన్న బీచ్ లలో పర్యాటకుల రక్షణకు మరిన్ని చర్యలు తీసుకోవాల్సిందిగా టిడిపి యువనేత మద్దులూరి అమర్నాథ్ సంబంధిత అధికారులను కోరారు. వాడరేవు బీచ్ లో ఐదుగురు మృత్యువాత పడ్డ ఘటనపై ఆయన తీవ్ర విచారం వెలిబుచ్చారు. సోమవారం చీరాల ప్రభుత్వ ఆసుపత్రిలో మృతుల కుటుంబాలను ఆయన పరామర్శించి ధైర్యం చెప్పారు. భవిష్యత్తులో ఏ అవసరం ఉన్నా ఎమ్మెల్యే కొండయ్య ను సంప్రదించాలని వారికి సూచించారు.

## పేదల ప్రాణాల మీద కూటమి లాభాలు

**కల్తీ మద్యం అరికట్టాలి అంటూ వైసిపి నాయకుల నినాదాలు**

శ్రీకాళహస్తి, రిపోర్టర్ బాబు(శుభోదయం న్యూస్):




పట్టణంలోని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నుండి ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ వరకు కల్తీ మద్యం అరికట్టాలి, నారా వారి సారా అరికట్టాలి అంటూ పెద్ద ఎత్తున మద్యంతో ప్రజల ప్రాణాలు తీస్తున్న కూటమి ప్రభుత్వానికి వ్యతిరేకంగా శ్రీకాళహస్తి మాజీ శాసన సభ్యులు బియ్యపు మధుసూదన్ రెడ్డి ఆదేశాల మేరకు శ్రీకాళహస్తి నియోజకవర్గ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు, మహిళలు భారీ ఎత్తున నిరసన తెలియజేశారు.ముందుగా శ్రీకాళహస్తి పట్టణ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నుండి నిరసన ర్యాలీ చేస్తూ ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ వద్ద ధర్నా నిర్వహించారు.అనంతరం ఎక్సైజ్ శాఖ వారికి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో అంజూరు.తారక శ్రీనివాసులు,గిరిధర్ రెడ్డి,ఉమ్మడి చిత్తూరు జిల్లా ప్రధాన కార్యదర్శిఉన్నం.వాసుదేవ నాయుడు,వయ్యాల కృష్ణారెడ్డి,తొట్టంబేడు మండల అధ్యక్షుడు కోగిలి.సుబ్రహ్మణ్యం,కంట ఉదయ్ కుమార్,బుల్లెట్ జయశ్యామ్ రాయల్,మైనార్టీ సెల్ ప్రెసిడెంట్ పటాన్ ఫరీద్,యువజన విభాగం టౌన్ ప్రెసిడెంట్ మునికృష్ణారెడ్డి,సురేంద్ర యాదవ్,కొత్తపాటి శ్రీనివాస్ రెడ్డి,పులి రామచంద్ర,కంచి.గురవయ్య,ముత్తు తదితరులు పాల్గొన్నారు.

## బార్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా ట్రస్ట్ వైస్ చైర్మన్ రామిరెడ్డిని ఘనంగా సన్మానించిన న్యాయవాదులు

గుంతకల్లు, ప్రతినిధి పల్లె రామాంజనేయులు(శుభోదయం న్యూస్):



బార్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా ట్రస్ట్ వైస్ చైర్మన్ రామిరెడ్డి నీ సోమవారంజూనియర్ సివిల్ జడ్జ్ కోర్టు వున్న గుంతకల్ బార్ అసోసియేషన్ సభ్యులును కలవడానికి బార్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా ట్రస్టి వైస్ చైర్మన్ ఏ. రామిరెడ్డి బార్ అసోసియేషన్ కార్యాలయానికి విచ్చేశారు. బార్ అసోసియేషన్ అధ్యక్షులు జయరాం, సభ్యులు సాదరంగా ఆహ్వానించారు. అనంతరం న్యాయవాదులతో సమావేశం ఏర్పాటు చేసుకొని న్యాయవాదులు ఎదుర్కొన్న సమస్యలు స్టేట్ బార్ కౌన్సిల్ తీసుకున్న నిర్ణయాలు న్యాయవాదులకు వివరించడం జరిగింది. ఈ సందర్భంగా మున్సిపల్ స్టాండింగ్ కౌన్సిల్ బిఎస్ కృష్ణారెడ్డి, భాస్కర్ గౌడ్, రజాఫ్ వలి,చెన్నకేశవులు యునిస్ అహ్మద్,ఆర్.బడే సాబ్, గోపాల్ కృష్ణ,ప్రతాప్ నాయుడు, జిపి తిమ్మారెడ్డి,చంద్రశేఖర్, తదితర న్యాయవాదులు ఆలూరు రామి రెడ్డి ని ఘనంగా సన్మానించడం ఈ కార్యక్రమంలో అసోసియేషన్ న్యాయవాదులు తదితరులు పాల్గొని రామ్ రెడ్డి కి సంఘీభావం తెలిపారు.

## సముద్ర స్థానానికి వెళ్లి మృతి చెందిన కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్సీ పోతుల సునీత

చీరాల, (శుభోదయం న్యూస్):



సముద్ర స్థానానికి వెళ్లి మృతి చెందినటువంటి వడ్డి సంఘానికి చెందిన గౌతం, షాలెం కుటుంబాన్ని ఎమ్మెల్సీ పోతుల సునీత పరామర్శించడం జరిగింది. పోతుల సునీత మాట్లాడుతూ కుటుంబానికి కూటమి ప్రభుత్వం అన్ని విధాలు అండగా ఉంటుందని, మీకు కాంపెన్సేషన్ ఇచ్చి, ఇంట్లో ఎవరికైనా ప్రభుత్వం ఉద్యోగం కల్పించాలని ప్రభుత్వానికి తెలుపుతామని కుటుంబ సభ్యులకు తెలిపేరు. మట్టి ఖర్చులు కింద పోతుల సునీత గౌతమ్, షాలెం కుటుంబాలకు చేరో 5000 రూపాయలు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ నాయకులు బండారుపల్లి హేమంత్ మువ్వల వెంకట రమణ అరవపల్లి కుమార్ నాశనమణికుమార్ డాక్టర్ తాడివలస దేవరజు , కృష్ణ అర్జున్ గోలి సాయి, ఆది గావిని, డానియల్ మరియు ఇతర నాయకులు పాల్గొనడం జరిగింది.

# సీజే బి.ఆర్. గవాయి పై దాడి రాజ్యాంగంపై దాడి చేసినట్టే






బాపట్ల జిల్లా(శుభోదయం న్యూస్):

మహా జననేత పద్మశ్రీ మందకృష్ణ మాదిగ పిలుపుమేరకు,భారత ప్రధాన న్యాయమూర్తి దళితుడు అయిన జస్టిస్ భూషణ్ రామకృష్ణ గవాయి, పై జరిగిన ,అమానుష దాడికి, నిరసనగా, ఈ రోజు బాపట్ల జిల్లా ఎమ్మార్పీఎస్, ఎం.ఎస్.పి మరియు అనుబంధ సంఘాల ఆధ్వర్యంలో బాపట్ల జిల్లా కేంద్రంలోని,చీలురోడ్డు సెంటర్ నుండి జిల్లా కలెక్టరేట్ వరకు నల్లజెండాలతో నిరసన తెలుపుతూ ర్యాలీగా వెళ్లి ,జిల్లా కలెక్టర్ కి సి.జె.ఐ, బి ఆర్ గవాయి పైన,అనాగరిక దాడి చేసిన వారిని తక్షణమే అరెస్ట్ చేయాలని అలాగే దాడి వెనుక ఉన్న కుట్రలను విచారణ కమిటీ నియమించి తద్వారా చర్యలు గైకొనాలని వినతిపత్రం ఇవ్వడం జరిగింది,ఈ నిరసన కార్యక్రమంలో ఎం.ఆర్.పి.ఎస్, ఎం ఎస్ పి బాపట్ల జిల్లా ఇన్చార్జి మంద పెంచలయ్య మాదిగ మాట్లాడుతూ సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి పై జరిగిన దాడి రాజ్యాంగం పై జరిగిన దాడిగా పరిగణిస్తున్నామని, దోషులను వెంటనే విచారణ ద్వారా శిక్షించి ఇలాంటి చర్యలు పునరావృతం కాకుండా చూడాలని, భవిష్యత్తులో కృష్ణ మాదిగ సిజెఐ పై దాడి ఘటన గురించి తీసుకునే కార్యాచరణను బాపట్ల జిల్లాలోని ఎమ్మార్పీఎస్ శ్రేణులు ముందుకు తీసుకెళ్లాలని చెప్పడం జరిగింది.బాపట్ల జిల్లా ఎంఎస్పి అధ్యక్షుడు బుడంగుంట్ల లక్ష్మీ నరసయ్య మాదిగ మాట్లాడుతూ సి జె ఐ. గవాయి ఒంటరి వాడు కాదని, ఆయనకు అండగా ఎం ఆర్ పి ఎస్, ఎం ఎస్ పి, లు మాత్రమే కాక ఇతర దళిత ప్రజా సంఘాలు అన్నిటినీ ఏకం చేసి ఉద్యమాన్ని మరింత ముందుకు తీసుకెళడానికి పద్మశ్రీ మంద కృష్ణమాదిగ నాయకత్వంలో సిద్ధంగా ఉన్నామని తెలియజేసినారు ఎం.ఆర్.పి.ఎస్ బాపట్ల జిల్లా అధ్యక్షుడు దుడ్డు వందనం మాదిగ, మాట్లాడుతూ ధర్మం ముసుగులో అధర్మవాదులు చేసిన చర్యగా భావిస్తున్నామని దేశంలో దళితులపై, దళిత అధికారులపై దాడులు పునరావృతమైతే కృష్ణ మాదిగ పిలుపు మేరకు 17 వ తేదీన ఎం ఆర్ పి, ఆఫీసు వద్ద నిరసన కార్యక్రమం, ఈ నెల 23 వ తేదీన అమరావతి లో జరిగే భారీ నిరసన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరడం జరిగింది.ఈ కార్యక్రమంలో బాపట్ల జిల్లాలోని ఎం ఆర్ పి ఎస్, ఎం ఎస్ పి, అనుబంధ సంఘాల జిల్లా నియోజకవర్గ,మండల,గ్రామ ఇంచార్జి, కో – ఇంచార్జి లు ,నాయకులు పాల్గొనడం జరిగింది.

# పెట్టుబడులకు ఆంధ్రప్రదేశ్ సురక్షితం డా.యం.ఉమేష్ రావు

శ్రీకాళహస్తి, రిపోర్టర్ బాబు(శుభోదయం న్యూస్):



జాతీయ సంస్థలు మాత్రమే కాకుండా అంతర్జాతీయ స్థాయిలో అగ్రస్థానంలో కొనసాగుతున్న అనేక పారిశ్రామిక దిగ్గజ సంస్థలు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టడం చాలా సురక్షితం అని భావిస్తున్నారు అని తెలుగుదేశం పార్టీ బిసి విభాగం రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డా.యం. ఉమేష్ రావు కొనియాడారు.సీఎం చంద్రబాబు దిశా నిర్దేశంలో,మంత్రి నారా లోకేష్ అకుంఠిత దీక్షతో,పట్టుదలతో రాష్ట్రం ఏర్పడ్డాక అతిపెద్ద పెట్టుబడి గూగుల్ ఏపీలో పెట్టనుందని, విశాఖపట్నంలో "గూగుల్ ఏఐ హబ్" పేరుతో పది బిలియన్ అమెరికన్ డాలర్ల (సుమారు రూ.87,250)తో గూగుల్ 1 గిగావాట్ హైపర్‌స్కేల్ డేటా సెంటర్ క్యాంపస్ ఏర్పాటుకు సంబంధించిన ఎంఓయుపై న్యూఢిల్లీలో రేపు సియం చంద్రబాబు సమక్షంలో సంతకాలు చేయనుండటం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కీర్తి పతాకం ప్రంచ దేశాలలో మరోసారి రెపరెపలాడిందని హర్షం వ్యక్తం చేశారు.ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో మరో కొత్త చరిత్రకు శ్రీకారం చుడుతూ, రుషికొండ ఐటీ పార్క్ లోని హిల్ నెంబర్–3లో సిఫీ డేటా సెంటర్ కు మంత్రి లోకేష్ శంకుస్థాపన చేయగా, అందుకుగాను రాష్ట్ర ప్రభుత్వం కేటాయించిన 3.6 ఎకరాల భూమిలో రూ.1500 కోట్ల పెట్టుబడితో రెండు దశల్లో ఏఐ ఎడ్జ్ డేటా సెంటర్ ను సిఫీ అభివృద్ధి చేయనున్నట్లు పేర్కొన్నారు. ఎన్డీయే కూటమి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అధికార పగ్గాలు చేపట్టిన తరువాత రాష్ట్రానికి 120 బిలియన్ డాలర్ల పెట్టుబడులు రాబోతుండగా, అందులో సగం విశాఖకు రావడంతో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆర్థిక రాజధానిగా విశాఖపట్నం కీర్తి గడిస్తోందని హర్షం వ్యక్తం చేశారు.ఎన్డీయే కూటమి ప్రభుత్వం ఏర్పడిన తరువాత ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని ఒక స్నేహపూర్వక పెట్టుబడి కేంద్రంగా తీర్చిదిద్దడంతో విశాఖకు టిసిఎస్, కాగ్నిజెంట్, అక్సెంచర్, గూగుల్ వంటి అంతర్జాతీయ సంస్థలు భారీ పెట్టుబడులతో విశాఖకు వస్తున్నారని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి డా.జి.దశరథాచారి, వన్నియకుల క్షత్రియ సంక్షేమం మరియు అభివృద్ధి కార్పొరేషన్ డైరెక్టర్ మిన్నల్ రవి, బిసి విభాగం రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డా.యం.ఉమేష్ రావు,తంగేళ్ళ పాలెం పిఎసియస్ ఛైర్మన్ బీమాల భాస్కర్ ముదిరాజ్, శ్రీకాళహస్తి పట్టణ కార్యనిర్వాహక కార్యదర్శి వజ్రం కిషోర్, శ్రీకాళహస్తి పట్టణ సహకార బ్యాంకు మాజీ ఛైర్మన్ డి.వి.నారాయణ, నాయీ బ్రాహ్మణ సాధికార సమితి తిరుపతి పార్లమెంటు సోషల్ మీడియా కన్వీనర్ కోట చంద్రశేఖర్, తిరుపతి పార్లమెంటు నాయకులు కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

# ఫీవర్ సర్వే నిర్వహించిన వైద్య సిబ్బంది





నల్లచెరువు మండలం, రిపోర్టర్ – మాలిక్ బాషా (శుభోదయం న్యూస్):

మండల కేంద్రంలోని విజయలక్ష్మి కాలనీలో సిహెచ్ఓ రామచంద్ర రెడ్డి ఆధ్వర్యంలో వైద్య సిబ్బంది సోమవారం ఫీవర్ సర్వే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కాలనీవాసులకు సీజనల్ వ్యాధులపై అవగాహన కల్పించారు. ప్రతిరోజు తమ ఇళ్లల్లో దోమలు రాకుండా జాగ్రత్త పడాలన్నారు. ఎక్కువ రోజులు నీరు నిల్వ ఉంచుకోకుండా చూసుకోవాలన్నారు. నీటి తొట్టెలపై మూతలు వేసుకొని వారానికి మించి నీరు నిల్వ ఉండకుండా నీటిని పారబోసి తొట్టెలను శుభ్రంగా కడిగి గంటపాటు ఎండబెట్టిన తర్వాత నీటిని నింపాలన్నారు. వాతావరణ పరిస్థితుల కారణంగా దగ్గు,జలుబు వంటి లక్షణాలు ఉన్నవారిని గుర్తించి మందులను పంపిణీ చేశారు. దోమల నివారణకు ప్రతి ఇంట్లో సాయంత్రం పూట వేపాకు పొగ వేసుకోవాలని చిన్నపిల్లలు ఇండ్లలో ఉంటే తప్పనిసరిగా దోమతెరలు వాడాలని తెలియజేశారు. దగ్గు జలుబు జ్వరం వంటి వాటితో ఎవరైనా బాధపడుతుంటే వెంటనే సంబంధిత ప్రభుత్వ వైద్యశాలలో చికిత్స చేయించుకోవాలని సూచించారు.ఏరియా ఏఎన్ఎం, ఆశా కార్యకర్తల రికార్డులను పరిశీలించారు. అనంతరం కాలనీలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రహరీ గోడ వెనుక భాగంలో పారుతున్న మురికి కాలువలో అబెట్ మందులను దోమల లార్వాను చంపడానికి మురికి కాలువలపై చల్లారు. కాలనీలో పాడుతున్న ప్రధాన మురికి కాలువ దాని ద్వారా వచ్చే వ్యాధుల గురించి ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తామని తెలియజేశారు.కార్యక్రమంలో పీహెచ్ఎన్ భారతి,సూపర్వైజర్ రెడ్డమ్మ, ఏఎన్ఎం యోగీశ్వరి,ఆశా కార్యకర్త కవిత గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# ఏజెన్సీలో 100% ఉద్యోగ రిజర్వేషన్ కోసం కదం తొక్కిన ఆదివాసీలు






వర్షాన్ని సైతం లెక్కచేయకుండా ఐ,టి,డి,ఎ ను ముట్టడించిన ఆదివాసీలు

**చింతూరు మండలం, రిపోర్టర్ బి దిలీప్ (శుభోదయం న్యూస్):**

హలో ఆదివాసీ చలో చింతూరు కార్యక్రమం విజయవంతం అల్లూరి సీతారామరాజు జిల్లా చింతూరులో సోమవారం నాడు హలో ఆదివాసీ చలో చింతూరు కార్యక్రమం ఆదివాసి నిరుద్యోగ సంఘం, ఆదివాసి జాయింట్ యాక్షన్ కమిటీ ఆదివాసి,గిరిజన సంఘాలు మరియు ఉపాధ్యాయ ఉద్యోగ సంఘాల ఐక్యతతో మహా ధర్నా కార్యక్రమం ఆదివాసీ నిరుద్యోగులు ఆదివాసీ ప్రజానీకంతో భారీగా నిర్వహించడం జరిగింది. ఆదివాసి నిరుద్యోగ సంఘం సభ్యులు పాయం వెంకటేష్,గొర్రె మీనా అధ్యక్షత వహించగా ఆదివాసీ గిరిజన సంఘం జాతీయ కార్యవర్గ సభ్యులు పాచిపెంట అప్పల నర్సు హాజరు కావడం జరిగింది. ఈ సందర్భంగా అప్పల నర్సు మాట్లాడుతూ ఎన్నికల సందర్భంగా ముఖ్యమంత్రి గారు ఇచ్చిన హామీని పెడచెవిన పెట్టి ఆదివాసీలకు తీవ్ర అన్యాయం చేస్తున్నారని, రాజ్యాంగం ప్రకారం 5వ షెడ్యూల్ ప్రాంతం ఆదివాసీల కోసం ఏర్పాటు చేయబడిందని ఇటువంటి ప్రాంతంలో కూడా ఆదివాసి అభివృద్ధికి తోడ్పడే జీవో నెంబర్ 3 రద్దుచేసి ఆదివాసీలకు ఉద్యోగ అవకాశాలు లేకుండా చేశాయని మండిపడ్డారు. ఐదవ షెడ్యూల్ ఏరియాలో గవర్నర్ కి రాష్ట్రపతికి విచక్షణమైనటువంటి అధికారాలు ఉన్నాయని టి,ఎ,సి తీర్మానం చేసే గవర్నర్,రాష్ట్రపతి రెగ్యులేటర్ ఆర్డర్స్ ద్వారా ఆదివాసీలకు 100 శాతం రిజర్వేషన్ సాధ్యమే అయిన ప్రభుత్వాలు ఆరకమైనటువంటి ప్రయత్నం చేయడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఆదివాసి జాయింట్ యాక్షన్ కమిటీ కేంద్ర కమిటీ నాయకులు మడివి నెహ్రూ,ఆదివాసి సంక్షేమ పరిషత్ రాష్ట్ర కార్యదర్శి కుంజా శ్రీను మాట్లాడుతూ ఆదివాసి ఓట్లతో గెలిచినటువంటి ఎమ్మెల్యేలు ఏజెన్సీ ప్రాంతం లో ఆదివాసీలకు 100% రిజర్వేషన్ కోసం మాట్లాడుకోవడం సిగ్గుచేటని ఎద్దేవా చేశారు.ఆదివాసి ప్రజానీకాన్ని ఏకం చేసి భవిష్యత్తు ఉద్యమాలను ఉధృతం చేస్తామన్నారు.ఈ కార్యక్రమంలో ఆదివాసి గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి పులి సంతోష్,సీసం సురేష్,పూనేమ్ ప్రదీప్, కారం నాగేష్,ఆదివాసీ జేఏసీ డివిజన్ చైర్మన్ జల్లి నరేష్, కుంజా అనిల్, యువ న్యాయవాది మడివి రవితేజ, ఆదివాసి కొండరెడ్ల సంఘం నాయకులు,ముళ్ళ కనకా రెడ్డి, నాయకపోడు సంఘం నాయకులు చిక్కాల బాలకృష్ణ,విఆర్ పురం ఎంపీపీ,కారం లక్ష్మి,కూనవరం జడ్పిటిసి గుజ్జ విజయ తుమ్మల ఎంపీటీసీ వేక రాజ్ కుమార్ ఏజీ కోడేరు సర్పంచ్ అగరం సుబ్బలక్ష్మి నిరుద్యోగ సంఘం నాయకులు చిచ్చడి రాము,పాయం రతన్,మోసం రాంబాబు,కూర చిట్టి బాబు, సలం వెంకటేష్,పోడియం శ్యామల,పూనం ప్రవీణ, బీరబోయిన గౌతమ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు

# విజృంభిస్తున్న అంటు వ్యాధులు

**బెల్లంకొండ, రిపోర్టర్ - శేషయ్య (శుభోదయం న్యూస్):**




మండల కేంద్రంతోపాటు గ్రామాల్లో దోమల నివారించడం అధికార యంత్రాంగం తూతూ మంత్రంగా చర్యలు చేపడుతుందని పలు గ్రామాల్లో పారిశుధ్యం లోపాలతో విజృంభిస్తున్న అంటూ వ్యాధులు డెంగు మలేరియా చికెన్ గునియా వ్యాధులు పట్ల అప్రమత్తంగా ఉండాల్సినటువంటి వ్యాధులు పట్ల ఆరోగ్యశాఖ నిబంధనలకు తూట్లు పొడిచినట్లు వ్యవహరించడంలో గ్రామాల్లో పారిశుధ్యం మురికి నీరు ప్రవహించడం ద్వారా వివిధ అంటూ రోగాలకు వస్తున్నాయ గ్రామంలో సుమారుగా 50 నుంచి 100 మంది జ్వరాలతో అలమటిస్తున్నారని డెంగ్యూ మలేరియా చికెన్ గునియా మరియు ఇతర అంటు వ్యాధులు వచ్చాయని భయపడుతూ చంటి పిల్లలతో భయభ్రాంతులకు గురిచే గురవుతున్నారు ప్రభుత్వం పారిశుధ్యం పై స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తున్నప్పటికీ ఆరోగ్య సిబ్బంది సూచనలు సలహాలు ఇవ్వడానికి కూడా గ్రామాల వైపు తిరిగి చూడకుండా ఉండడం గమనార్హం ఆరోగ్య శాఖ పలు గ్రామాల్లో పర్యటించి సూచనలు సలహాలు ఇచ్చి అంటు వ్యాధులుప్రబలకుండా చర్యలు చేపడితే కొంతవరకు అంటువ్యాధులు అరికట్టే అవకాశం ఉంటుందని ప్రజలు కోరుతున్నారు ప్రతి గ్రామంలో చిన్నలు పెద్దలు తో పాటు వృద్ధులు జ్వరాలు బారి నుండి తగ్గుతూ వస్తున్న జరాలతో దగ్గలు వ్యాధులతో ఇబ్బందులకు గురవుతున్నారు సంబంధిత ఆరోగ్యశాఖ తూతూ మంత్రంగా క్లినిక్ లో సమయపాలన పాటించకుండా వారి ఇష్టానుసారంగా వస్తున్న పట్టించుకునే అధికారులు ఇక్కడ లేరు ప్రభుత్వాలు వైద్య మరియు పోలీస్ అత్యవసర సేవలందిస్తున్న అందరికీ నిబంధనలు మండల ఉండాలని నిబంధనలు ఉన్నప్పటికీ ఆ నిబంధనలను కొంతవరకే పని చేస్తాయని జిల్లా ఆరోగ్యశాఖ అధికారి సిబ్బందికి తొత్తుగా వ్యవహరిస్తుండు అంతర్యం ఏమిటి మండల ప్రజలు ప్రశ్నించారు ఏది ఏమైనా అధికార పార్టీ నాయకులు చొరవ తీసుకొని మండల హెడ్ క్వార్టర్లు హెల్త్ సిబ్బంది మరియు గ్రామాల్లో నివాసం ఉండే ఏర్పాట్లు స్థానిక శాసనసభ్యులు చొరవ తీసుకొని మండలంలోని ఆరోగ్య సిబ్బంది నివాస్కున్నట్లుగా చర్యలు చేపట్టాలని మన ప్రజలు కోరుతున్నారు.

## లింగసముద్రం పేకాట శిబిరం పై దాడి

**లింగసముద్రం, కే సురేష్(శుభోదయం న్యూస్):**




లింగసముద్రంలోని కొత్తచెరువు సమీపంలో సాయంత్రం4:00గంటల సమయంలో పేకాట శిబిరంపై లింగసముద్రం ఎస్ ఐ నారాయణ మరియు వారి సిబ్బందితో కలిసి దాడి చేసి నలుగురు వ్యక్తులను పట్టుకొని వారి దగ్గర ఉన్న 20200/- నగదును మరియు వ్యక్తులను అదుపు లోకి తీసుకోవడం జరిగింది.

## జీఎస్టీ 2.0 సూపర్ సేవింగ్స్ ఎస్కేయూ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఏ లక్ష్మయ్య



**గుంతకల్లు, ప్రతినిధి పల్లె రామాంజనేయులు (శుభోదయం న్యూస్):**

జీఎస్టీ 2.0 సూపర్ సేవింగ్స్ పై ప్రజలకు ఎన్నో లాభాలు ఉన్నాయని ఎస్కేపి డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్లక్ష్మయ్య అన్నారు సోమవారంఎస్ కే పి ప్రభుత్వ డిగ్రీ కళాశాల (స్వయంప్రతిపత్తి) లో ఈరోజు జీఎస్టీ 2.0 సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్ కార్యక్రమాలలో కళాశాల వాణిజ్య మరియు అర్థశాస్త్ర విభాగాలు డా. యు .రాఘవేంద్ర ప్రసాద్ ఆధ్వర్యంలో అతిధి ఉపన్యాసాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా స్థానిక హర్ష టయోటా కంపెనీ మేనేజర్, డి. ఎల్.వి. గంగిరెడ్డి పాల్గొని, తన ప్రసంగములో తగ్గిన జీఎస్టి ధరలు వాటి అమలు వినియోగదారులు కలిగే లాభాల గురించి విద్యార్థులకు వివరించడం జరిగింది. కళాశాల ప్రిన్సిపల్ డా. లక్ష్మయ్య మాట్లాడుతూ ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ విద్యార్థులు ఈ అతిధి ఉపన్యాసం ద్వారా గ్రహించిన విషయాలను అర్థం చేసుకొని మీ ఇంటిలో, మీ వీధిలో వినియోగదారులకి అవగాహన కల్పించాలని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు ఎం బసవరాజు, ఎన్ ఎ అల్తాఫ్, కె రాజశేఖర్, డా. మరి స్వామి పాల్గొనడం జరిగింది.

## దివ్యాంగుల వద్దకు వెళ్లి సమస్యలు తెలుసుకుంటున్న కలెక్టర్ వి వినోద్ కుమార్

**బాపట్ల జిల్లా(శుభోదయం న్యూస్):**



ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో దివ్యాంగుని వద్దకు వెళ్లి సమస్యను తెలుసుకుంటున్న కలెక్టర్ వి. వినోద్ కుమార్..

## శాప్ డైరెక్టర్ కొవ్వాసు జగదీశ్వరి, విజయ నాయక్ దంపతుల కుమార్తె ధ్రువిజాక్ష ఘనంగా పుట్టినరోజు వేడుకలు

**పోలవరం, ప్రతినిధి(శుభోదయం న్యూస్):**



పోలవరం మండలం చేగొండపల్లి గ్రామంలో ఏపీ స్పోర్ట్స్ అథారిటీ డైరెక్టర్ కొవ్వాసు జగదీశ్వరి, విజయ నాయక్ దంపతులు ముద్దుల కుమార్తె ధ్రువిజాక్ష పుట్టినరోజు వేడుకలు చేగొండపల్లి పార్టీ కార్యక్రమంలో ఘనంగా నిర్వహించారు. అనంతరం కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. గ్రామస్థులు, స్థానికులు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. టిడిపి నాయకులు పాల్గొని ధ్రువిజాక్ష కి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. ఇటువంటి పుట్టిన రోజులు మరెన్నో జరుపుకోవాలని ధ్రువిజాక్ష ను ఆశీర్వదించారు.

## శ్రేష్ఠ పథకం పై ఉన్న సమస్యల పై ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం కు వినతి పత్రం

**గుంతకల్లు, ప్రతినిధి పల్లె రామాంజనేయులు( శుభోదయం న్యూస్):**



ఎస్సీ ఎస్టీలకు కేంద్ర ప్రభుత్వం శ్రేష్ట పథకం ద్వారా భారీ స్థాయిలో సబ్సిడీ కళాశాలలకు ఇస్తున్న నేపథ్యంలో శ్రేష్ట పథకంలో కొన్ని లోకల్ నాన్లోకల్ సమస్యలు ఉన్నాయని వాటిని పరిష్కరించాలని సోమవారం బాబురావు తోపాటు విద్యార్థులు ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాంకో వినతిపత్రం అందజేశారు ఈ కార్యక్రమంలో శేషాద్రి విద్యార్థులు భువన ప్రతిమ వెంకట సాయి వీరందరూ మాణిక్ పబ్లిక్ పాఠశాల హుస్నాబాద్ బీదర్ చెందినవారు

## కనిగిరిలో నకిలీ మద్యం వ్యతిరేక ర్యాలీ

**పామూరు మండల, రిపోర్టర్ బండి రమేష్(శుభోదయం న్యూస్):**




వైఎస్సార్సీపీ ఇంచార్జి దద్దాల నారాయణ యాదవ్ ఆదేశాల మేరకు కనిగిరిలో నకిలీ మద్యం వ్యతిరేకంగా భారీ నిరసన ర్యాలీ నిర్వహించారు. మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్ నివాసం వద్ద ప్రారంభమైన ర్యాలీ, ఒంగోలు బస్టాండ్ వద్ద ఉన్న ఎక్సైజ్ కార్యాలయం వరకు సాగింది. ఈ సందర్భంగా ఎక్సైజ్ సీఐ విజయభాస్కర్‌రావుకు వినతిపత్రం అందజేశారు.పార్టీ నాయకులు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం నకిలీ మద్యం సరఫరాతో ప్రజల ప్రాణాలతో ఆడుకుంటోందని తీవ్రస్థాయిలో విమర్శించారు. రాష్ట్రవ్యాప్తంగా వైన్‌షాప్‌లు, బెల్టుషాప్‌లపై విస్తృత తనిఖీలు జరిపి నకిలీ మద్యం తయారీదారులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో అబ్దుల్ గఫార్, గంగసాని లక్ష్మి, గంగసాని హుస్సేన్‌రెడ్డి, పులి శాంతి, చప్పిడి సుబ్బయ్య, వైఎస్సార్‌సీపీ శ్రేణులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## చెట్ల పైన విద్యుత్ తీగలు

**గుంతకల్లు, ప్రతినిధి పల్లె రామాంజనేయులు ( శుభోదయం న్యూస్):**



సిఐటియు కాలనీలో చెట్లపై విద్యుత్ వైర్లు వేలాడుతూ ఉండడంతో కాలనీవాసులు భయాందోళనల గురవుతున్నారు విద్యుత్ స్తంభాలు ఏర్పాటు చేయడంలో విద్యుత్ అధికారులు నిర్లక్ష్య వైఖరి చూపిస్తున్న తర్గంలో విద్యుత్ తీగలను ఏకంగా చెట్లపైనే వేలాడుతూ ఉండడం వర్షాకాలంలో విపరీతమైన గాలులు వచ్చినప్పుడు విద్యుత్ తీగలు తెగి ప్రజలపై పడే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి. విద్యుత్ అధికారులు తక్షణమే చర్యలు తీసుకుని విద్యుత్ స్తంభాలు ఏర్పాటు చేయాలని కాలనీవాసులు కోరుతున్నారు





## ఆ కంట్రోల్ ఎప్పుడూ వాళ్లకివ్వొద్దు.. సిద్దుజొన్నలగడ్డ స్టైల్‌లో తెలుసు కదా ట్రైలర్

సిద్దుజొన్నలగడ్డ నటిస్తున్న రొమాంటిక్ ఎంటర్‌టైనర్ తెలుసు కదా. నీరజ కోన డైరెక్ట్ చేస్తున్న ఈ మూవీలో శ్రీనిధి శెట్టి, రాశీఖన్నాఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తున్నారు. ఈ మూవీ అక్టోబర్ 17న ప్రేక్షకుల ముందుకురానుంది. ప్రమోషన్స్‌లో భాగంగా మేకర్స్ ట్రైలర్‌ను విడుదల చేశారు. నువ్వేరోజైతే నీ ఆడదానికెళ్లి నీకన్నీళ్లు, నీ బాధ చూపిస్తావో.. ఆరోజు నువ్వే నీ జుట్టు తీసుకెళ్లి దాని చేతిలో పెట్టినోడివవుతవ్ బ్రదర్.. ఆ కంట్రోల్ ఎప్పుడూ వాళ్లకివ్వొద్దు.. పవర్ సెంటర్ ఎప్పుడూ ఇక్కడ మెయింటైన్ అవ్వాలి అంటూ సిద్దు స్టైల్‌లో సాగుతున్న డైలాగ్స్‌తో మొదలైంది ట్రైలర్. ఎవరిని ప్రేమించాలి.. ఎంత ప్రేమించాలి.. ఎలా ప్రేమించాలి అనేది మన కంట్రోల్‌లో ఉండాలి.. సిద్దు చెప్పున్న డైలాగ్స్ సినిమాపై క్యూరియాసిటీ పెంచేస్తున్నాయి. నిన్న చూస్తే భయమేస్తుంది అని రాగ (శ్రీనిధి శెట్టి) అంటుంటే..భయపడు అయితే అంటున్నాడు సిద్దు (వరుణ్). నిన్ను చేసుకుంటే నా లైఫ్ బాగుంటుందని గ్యారంటీ ఇవ్వగలుగుతావా.. ? అంజలి (రాశీఖన్నా) అడుగుతుంటే నీకు గ్యారంటీ, వారంటీలు ఇవ్వడానికి నేనేం సేల్స్‌మెన్ కాదంటున్నాడు. సినిమా ట్రయాంగిల్ స్టోరీ నేపథ్యంలో సాగనున్నట్టు ట్రైలర్ హింట్ ఇచ్చేస్తుంది. ఈ చిత్రంలో వైవా హర్ష కీలక పాత్రలో నటిస్తుండగా.. నేషనల్ అవార్డు విన్నింగ్ ఎడిటర్ నవీన్ నూలి ఈ చిత్రానికి పనిచేస్తున్నాడు. ఎస్ థమన్ సంగీతం అందిస్తున్నాడు. స్టైలిష్ట్‌గా పాపులర్ అయిన నీరజ కోన ఈ సినిమాతో దర్శకురాలిగా అదృష్టాన్ని పరీక్షించుకునేందుకు రెడీ అయింది.




## నక్సలైట్‌గా ఆనంద్‌దేవరకొండ.. Takshakudu లుక్ వైరల్



బేబి సినిమాతో సూపర్ హిట్టు కొట్టాడు ఆనంద్‌దేవరకొండ. ఆ తర్వాత వినోద్ అనంతోజ్ డైరెక్షన్‌లో నటించిన మిడిల్ క్లాస్ మెలోడీస్ బాక్సాఫీస్ వద్ద మంచి టాక్ తెచ్చుకుంది. వినోద్ అనంతోజ్, ఆనంద్ దేవరకొండ కాంబోలో మరో సినిమా రాబోతుంది. ఈ ఇద్దరూ ఈ సారి విభిన్న కథాంశంతో వస్తున్నట్టు తాజాగా రిలీజ్ చేసిన పోస్టర్ చెబుతోంది. ఆనంద్ దేవరకొండ నటిస్తున్న నెట్‌ఫ్లిక్స్ ఒరిజినల్ Takshakudu. ఈ ప్రాజెక్ట్‌ను అధికారికంగా ప్రకటిస్తూ టైటిల్, ఫస్ట్ లుక్‌ను విడుదల చేసింది. ఇందులో ఆనంద్ దేవరకొండ నక్సలైట్‌గా కనిపించబోతున్నట్టు క్లారిటీ ఇచ్చేశారు మేకర్స్. వేటగాడి చరిత్రలో జింకలు దోషులు.. అనే క్యాప్షన్ సినిమాపై క్యూరియాసిటీ పెంచుతోంది. ఈ మూవీలో లాపతా లేడీస్ ఫేం నటాన్షి గోయెల్ టాలీవుడ్ ఎంట్రీ ఇస్తోంది. సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమా బ్యానర్లపై సంయుక్తంగా నిర్మిస్తున్నారు. ప్రీమియర్ డేట్‌తోపాటు ఇతర వివరాలపై రానున్న రోజుల్లో క్లారిటీ ఇవ్వనుంది ఆనంద్ దేవరకొండ టీం. తిరుగుబాటు ప్రతీకార డ్రామా నేపథ్యంలో వచ్చే ఈ చిత్రంపై ఫస్ట్ లుక్‌తో అంచనాలు పెరిగిపోతున్నాయి.

## 'జగద్ధాత్రి' సీరియల్ హీరోయిన్‌కి పెళ్లి కళ.. ప్రియుడు ఎవరంటే?

తెలుగు సీరియల్ నటి గుడ్ న్యూస్ చెప్పేసింది. ఆమెనే 'జగద్ధాత్రి' సీరియల్ హీరోయిన్ దీప్తి మన్నె. పదిరోజుల క్రితం తన ప్రేమ విషయాన్ని బయటపెట్టిన ఈమె.. ఇప్పుడు ప్రియుడిని పరిచయం చేసింది. ఇద్దరు జంటగా, రొమాంటిక్‌గా దిగిన ఫొటోలని సోషల్ మీడియాలో పోస్ట్ చేసింది. తోటీ నటీనటులు ఈమెకు శుభాకాంక్షలు చెబుతున్నారు. ఇంతకీ దీప్తి ప్రియుడు ఎవరు? తెలుగులో సీరియల్స్ అనగానే కన్నడ నటులే గుర్తొస్తారు. అలాంటి వాళ్లలో దీప్తి మన్నె ఒకరు. బెంగళూరులో పుట్టిన ఈ బ్యూటీ తొలుత కన్నడలో సీరియల్స్, సినిమాలు చేసింది. తర్వాత తెలుగులోకి ఎంట్రీ ఇచ్చింది. గత కొన్నేళ్లలో 'రాధమ్మ కూతురు', 'జగద్ధాత్రి', 'పద్మావతి' తదితర సీరియల్స్ చేసింది. ఇక సెలవ్ అనే తెలుగు మూవీతో పాటు యెవన్, దేవదాస్ బ్రదర్స్, కర్త, హింగ్యాకే, నమ్మూర హైక్లు అనే కన్నడ చిత్రాల్లో నటించింది. ప్రస్తుతం తాను రోహన్‌తో ప్రేమలో ఉన్నానని దీప్తి.. ఇన్ స్టా వేదికగా బయటపెట్టింది. ఇతడికి ఇండస్ట్రీతో సంబంధం లేనట్లు తెలుస్తోంది. 'డియర్ రోహన్. నీ కోసమే ఇన్నాళ్లుగా నేను ఎదురుచూస్తున్నాను. నాకు దక్కిన మరపురాని బహుమతి నువ్వు. నన్ను కోరుకున్నందుకు థ్యాంక్యూ. ఐ లవ్ యూ' అని ప్రియుడి గురించి దీప్తి చెప్పుకొచ్చింది. ప్రస్తుతానికైతే పరిచయం చేసింది. త్వరలో నిశ్చితార్థం, పెళ్లి ఉండొచ్చని తెలుస్తోంది. బహుశా ఈ ఏడాది పూర్తయ్యేలోపు శుభకార్యాలు చేస్తారేమో!



## 'కె. ర్యాంప్' సినిమాతో రీఎంట్రీ ఇస్తున్న ఒకప్పటి హీరోయిన్

టాలీవుడ్‌లో ఒకప్పుడు స్టార్ హీరోయిన్స్‌గా గుర్తింపు పొందిన వారు ఇప్పుడు మళ్లీ రీఎంట్రీ ఇస్తున్నారు. ఈ క్రమంలోనే జెనీలియా, భూమిక, అన్షు, లయ, రంభ, మీనా, విజయశాంతి,సంగీత వంటి హీరోయిన్లు రీఎంట్రీ ఇచ్చారు. వీరిలో కొంతమంది మెప్పించారు కూడా. అయితే, తాజాగా ముంబై బ్యూటీ కామ్న జెఠ్మలానీ టాలీవుడ్‌లోకి మరో ఛాన్స్ కోసం వచ్చేసింది. కిరణ్ అబ్బవరం సినిమా కె.ర్యాంప్‌తో ప్రేక్షకులను పలకరించనుంది. 2005లో తెలుగులో వచ్చిన ప్రేమికులు సినిమా ద్వారా ఆమె సినీరంగ ప్రవేశం చేసింది. తన మూడో చిత్రమైన రణంతో బాగా పాపులర్ అయింది. అయితే, ఆ తర్వాత కింగ్, సైనికుడు వంటి సినిమాల్లో కనిపించినా పెద్దగా ప్రభావం చూపించలేదు. 2013లో చివరిగా శ్రీ జగద్గురు ఆది శంకర మూవీలో మాత్రమే కనిపించింది. సుమారు 12 ఏళ్ల తర్వాత మళ్లీ తెలుగు వెండితెరపైకి కామ్నా జెఠ్మలానీ రానుంది. కామ్నా జఠ్మలానీ 2014, ఆగస్టు 11న బెంగళూరుకు చెందిన పారిశ్రామికవేత్త సూరజ్ నాగ్ పాల్‌ను వివాహం చేసుకుంది. సినిమా ఛాన్సుల కోసం ఈ విషయాన్ని కూడా ఆమె కొంత కాలం దాచింది. అయినప్పటికీ అవకాశాలు మాత్రం రాలేదు. ఇన్నేళ్ల తర్వాత ఆమె కె.ర్యాంప్‌తో వస్తుంది. అయితే, ఎంతమాత్రం విజయం సాధిస్తుందో చూడాల్సి ఉంది. రీసెంట్‌గా జూనియర్ సినిమాతో జెనీలియా మెప్పించింది. కానీ, తమ్ముడు సినిమాలో లయ పాత్ర అంతగా క్లిక్ కాలేదని చెప్పాలి. మరోవైపు సంగీత మాత్రం రీఎంట్రీలో చాలా సినిమాలతో అదరగొట్టేస్తుంది. అయితే.., భూమిక, మీరా జాస్మిన్, సదా వంటి స్టార్స్ ఇప్పటికే గట్టిపోటీ ఇచ్చేందుకు రేసులో ఉన్నారు.

## దీపిక అడిగితే ఇవ్వాల్సిందే.. మేమూ మనుషులమే!



మిగతా ఇండస్ట్రీల మాదిరిగా సినీ పరిశ్రమ ఓ పద్ధతి ప్రకారం లేదు. ఇక్కడ పనిగంటలు కరెక్ట్‌గా ఉండవు. అన్నిచోట్లా ఉన్నట్లుగానే ఇక్కడ కూడా ఎనిమిది గంటలు పనిచేసే విధానాన్ని అనుసరించాలని బాలీవుడ్ స్టార్ హీరోయిన్ దీపికా పదుకొణె కొంతకాలంగా డిమాండ్ చేస్తోంది. చిన్న, మధ్యతరహా సినిమాలకు ఈ డిమాండ్లు సెట్ అవుతాయేమో కానీ భారీ బడ్జెట్ చిత్రాలకు వీటిని ఫాలో అవడం కష్టం! ఈ కారణం వల్లే స్పిరిట్, కల్కి 2898 ఏడీ వంటి సినిమాలు దీపిక చేజారిపోయాయి. దీపిక డిమాండ్ గురించి తాజాగా అర్జున్ రెడ్డి హీరోయిన్ షాలిని పాండే స్పందించింది. ఆమె మాట్లాడుతూ.. నాకు దీపికా పదుకొణె అంటే చాలా ఇష్టం. స్కూల్‌లో చదువుకునే రోజుల నుంచి తనను చూస్తున్నాను. ఆమె జర్నీని ఫాలో అయ్యాను. తనొక గొప్ప యాక్టర్. తనకు ఏది అవసరమో దాని గురించి నిర్భయంగా మాట్లాడుతుంది. మానసిక ఆరోగ్యం కూడా ముఖ్యమని నొక్కి చెప్పింది. తనవల్లే మేమందరం మానసిక ఆరోగ్యం గురించి ఓపెన్‌గా మాట్లాడగలుగుతున్నాం. తను కోరుకున్నది తనకు దక్కాల్సిందేనని నా అభిప్రాయం అని చెప్పుకొచ్చింది. అటు కొంకణ సేన్ శర్మ మాట్లాడుతూ.. మేమేం సర్జరీ చేసే డాక్టర్స్ కాదు కదా.. మేమూ మనుషులమే! మాకూ చిన్నపాటి బ్రేక్స్ కావాలి అని పేర్కొంది. షాలిని పాండే తొలి చిత్రం అర్జున్ రెడ్డితో బాగా పాపులర్ అయింది. తమిళ, హిందీ భాషల్లో సినిమాలు చేసింది. డబ్బా కార్టెల్ అనే వెబ్ సిరీస్‌లోనూ తళుక్కుమని మెరిసింది. ధనుష్ ఇడ్లీ కొట్టు మూవీలో కీలక పాత్ర పోషించింది. ఈ మూవీ అక్టోబర్ 1న ప్రేక్షకుల ముందుకు వచ్చింది. ప్రస్తుతం బాలీవుడ్‌లో ఓ సినిమా చేస్తోంది.